


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 14-06-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 226 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేయండి

## సీఎం జగన్‌తో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు భేటీ




అమరావతి, (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఉద్యోగ సంఘాలు భేటీ అయ్యాయి. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పలు విభాగాలకు చెందిన ఉద్యోగ సంఘాలు సీఎం జగన్‌తో సమావేశమయ్యారు. ఉద్యోగులకు సంబంధించిన అంశాల్లో కేబినెట్ నిర్ణయాలు, జీపీఎస్‌పై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఉద్యోగులు సంతోషంగా ఉంటేనే డెలివరీ మెకానిజం బాగుంటుందని, ప్రజలు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు. ఉద్యోగుల్ని సంతోషంగా ఉంచడానికి ప్రతి కార్యక్రమం మనసా, వాచా కర్మేణా చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తన మనసు ఎప్పుడూ ఉద్యోగులకు మంచి చేయడం కోసమే ఉంటుందని.. రాజకీయ కారణాలతో ఎవరైనా ఏదైనా చెప్పినా వాటిని విశ్వసించనవసరం లేదని సూచించారు. ఉద్యోగులు బాగుండాలని చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు. తొలిసారి ప్రభుత్వం సమస్యలను సమస్యలుగా వదిలేయకుండా.. ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం చూపించాలని ప్రయత్నిస్తున్నామని చెప్పారు. దాని వల్ల ఉద్యోగులకూ, రాష్ట్ర ప్రభుత్వానికీ మంచి జరగాలని ఆలోచన చేశామన్నారు. జీపీఎస్ కోసం రెండు సంవత్సరాలు కసరత్తు చేశామని సీఎం జగన్ వివరించారు. 'ఉభయ ప్రయోజకరంగా ఉండే విధంగా జీపీఎస్‌ను రూపొందించాం. 2003లో ప్రభుత్వాలు ఇది అయ్యేపని కాదని చేతులు ఎత్తేశాయి. ఆ పరిస్థితి కూడా రాకూడదు, ఉద్యోగులు రోడ్డుమీదకు రాకూడదనే ఉద్దేశ్యంతో ఎంతో ఆలోచన చేశాం. మీరు ఈ రోజు తీసుకుంటున్న జీతం బేసిక్‌లో కనీసం 50 శాతం పెన్షన్‌గా వచ్చేలా ఏర్పాటు చేశాం. ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణలోకి తీసుకుని డీఆర్‌లు జీపీఎస్‌లో ఇస్తున్నాం. రిటైర్ అయిన ఉద్యోగుల జీవన ప్రమాణాలు స్థిరంగా మెయింటైన్ కావడానికి తగినట్టుగా గ్యారంటీ పెన్షన్ స్కీంను తీసుకువచ్చాం. 1.35 లక్షల మంది సచివాలయ ఉద్యోగులను నియమించాం.

వీళ్లందరూ భవిష్యత్తులో జగన్ నాకు మంచి చేశాడన్న మాట రావాలే తప్ప.. మరో మాట రాకూడదని, ఉద్యోగులకు మంచి జరగాలని చేశాం. ఇంత సిన్సియర్‌గా ఒక పరిష్కారం వెదికిన పరిస్థితి రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదు. భవిష్యత్‌లో జీపీఎస్ అనేది దేశానికే రోల్ మోడల్ అవుతుంది. ఈ పథకం ఉద్యోగులకు మేలు చేస్తుంది. మీకు అన్ని రకాలుగా మంచి జరగాలని కోరుకుంటున్నాను. ఈ ప్రభుత్వం మీది. మిమ్నల్ని పూర్తిగా భాగస్వామ్యులు చేసుకున్నాం. మీ మొహంలో చిరునవ్వు ఉంటేనే మీరు బాగా చేయగలుగుతారు. ప్రజలు సంతోషంగా ఉంటారు. రిటైర్ అయిన ఉద్యోగుల జీవన ప్రమాణాలను కాపాడినట్టు అవుతుంది' అని

తరువాయి 2లో..

# జమ్మూలో భూకంపం..
# ఢిల్లీలోనూ ప్రకంపనలు



జమ్మూ : ఉత్తర భారతదేశంలో మంగళవారం భూకంపంఆందోళనకు గురిచేసింది. ఈ మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జమ్మూకశ్మీర్ లోని దోడాలో భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేలుపై దీని తీవ్రత 5.4గా నమోదైంది. దోడాలోని గందో భలేసా గ్రామానికి 18 కి.మీల దూరంలో 6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ భూకంప ప్రభావంతో దేశ రాజధాని ఢిల్లీఎన్‌సీఆర్, పంజాబ్ సహా పలు ఉత్తరాది ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. ఢిల్లీలో 10 సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొన్ని చోట్ల ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు. అయితే, ప్రస్తుతానికి ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు.

**పాక్‌లో ఇళ్ల నుంచి బయటకు పరుగులు**

భారత్‌తోపాటు అటు పాకిస్థాన్‌లోనూ పలు ప్రాంతాల్లో 5.6 తీవ్రతతో

తరువాయి 2లో..

## పవన్ వ్యాఖ్యలతో ఆసక్తికరంగా
# ఏపీ రాజకీయాలు




అమరావతి,(విజయభాను న్యూస్) : జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. వచ్చే డిసెంబర్‌లోనే ఏపీ తెలంగాణ లో ముందస్తు ఎన్నికలు వస్తాయని అన్నారు.

జనసేన సిద్ధాం తాలకు ఆకర్షితులై యువత ముందుకు వస్తున్నారని, తెలంగాణలో అన్ని నియోజకవర్గాల్లో బాధ్యతలు

తరువాయి 2లో..

# 'అవినీతి ఎక్కడ జరిగిందో అమిత్ షా, నడ్డాలు చెప్పలేకపోయారు'

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి స్పష్టం

అమరావతి, (విజయభాను న్యూస్) : కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య ఎప్పుడూ సహకారం ఉంటూనే ఉంటుందని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. కేంద్రానికి రాష్ట్రం, రాష్ట్రానికి కేంద్ర సహకారం ఉంటుందని, పార్టీ వేరు, ప్రభుత్వం వేరని ఆయన పేర్కొన్నారు. రెండు ప్రభుత్వాల మధ్య ఎప్పటికీ సత్సంబంధాలు ఉంటాయన్నారు విజయసాయిరెడ్డి. అవినీతి ఎక్కడ జరిగిందో అమిత్ షా, నడ్డా చెప్పలేకపోయారని, కేంద్రం ఇచ్చే నిధులకు ఆడిటింగ్ నిర్వహిస్తున్నారు కదా.. వాళ్ల ఆడిటింగ్‌లో ఎక్కడైనా అవినీతిని గుర్తించారా అని ప్రశ్నించారు. అవినీతి అని సాధారణంగా ఆరోపణలు చేశారని, రాష్ట్రానికి కేంద్రం



ఇవ్వాల్సిన ప్రత్యేక హెూదా, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దుపై ప్రకటన చేయలేదని, విభజన చట్టంలోని హామీలను కేంద్రం నెరవేర్చలేదన్నారు. ఏ

తరువాయి 2లో..

# ఏపీలో భారీగా టీచర్ల బదిలీలు




విజయవాడ: ఏపీలో భారీగా టీచర్ల బదిలీలు చేపట్టింది విద్యాశాఖ. 56, 829 మంది టీచర్లను బదిలీ చేస్తూ ఏపీ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో టీచర్ల బదిలీలు చేపట్టింది. ఉద్యోగుల సీనియారిటీ, మెరిట్ ఆధారంగా టీచర్ల బదిలీల నిర్వహణ చేపట్టింది. ఉమ్మడి 13 జిల్లాల్లోనూ బదిలీ ప్రక్రియ షురూ చేసింది ఏపీ విద్యాశాఖ.

## ఏపీ ఇంటర్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ రిజల్ట్స్ వెల్లడి

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియెట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు ఇవాళ (మంగళవారం, జూన్ 13) వచ్చేశాయ్. ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్‌కు సంబంధించి అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ-ఇంప్రూవ్ మెంట్ ఫలితాల్ని ఏపీ ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎంవీ శేషగిరిబాబు రిలీజ్ చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకు

తరువాయి 2లో..




## సుమారు 40 వేల మంది అర్హులైన వారి
# ఓట్లను తొలగించడం అన్యాయం

- ఓటర్ల జాబితాను పునః పరిశీలన చేసి తుది జాబితాను విడుదల చేయాలి
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఎన్నికల సంఘం ప్రతీ ఏడాది జనవరిలో విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాకు సంబంధించి తూర్పు నియోజకవర్గం పరిధిలో పలు పోలింగ్ బూత్లో అనేక మంది అర్హులైన వారి ఓట్లను తొలగించారని జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ కు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన అనంతరం పూర్తిస్థాయిలోప పరిశీలన చేపట్టి అర్హులైన ఓటర్లను జాబితాలో చేరుస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెలగపూడి తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా బీఎల్ఎలు క్షేత్ర స్థాయిలో కనీసం ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయకుండా, ఓటర్ల అభిప్రాయం తెలుసుకోకుండా వాలంటీర్ల సూచనల మేరకు ఓట్లను ఇష్టానుసారంగా తొలగించటం అన్యాయమని భావిస్తున్నాను.

ఒకే బూత్ పరిధిలో చిరునామాలు మారిన సమయంలో డోర్ నెంబర్ల వారీగా పరిశీలన చేస్తే, కనీసం ఓటర్లు ఉన్న సంగతి అయినా తెలుసుకోవచ్చు. జాబితా నుంచి ఓటర్లను తొలగించినప్పుడు కనీసం ఎందుకు తొలగించారో అనే విషయాన్ని తెలియజేయాల్సి ఉంది. కానీ ఎలాంటి సమాచారం ఇవ్వటం లేదు. కొన్ని ఇళ్లలో కుటుంబసభ్యుల్లో కొందరిని

తరువాయి 2లో..

# విద్యార్థులకు జగనన్న విద్య కిట్లు పంపిణీ



మధురవాడ విజయభాను న్యూస్ : ప్రతి ఒక్క విద్యార్థికి కార్పొరేట్ స్కూల్ లో అందించే విద్యను ప్రభుత్వ పాటశాలలో అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జీవిఎంసి జోన్ 2 పరిధి 6వ వార్డులో ఉన్న చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో విడత జగనన్న విద్య కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయిలో చూడాలన్నదే జగనన్న లక్ష్యమని, గతంలో ఏ ప్రభుత్వంలో కూడా ఇటువంటి నాన్యమైన విద్యను అందించలేదని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి కిట్లు పంపిణీ కాకుండా నాడు నేడు నిధులతో ప్రతి పాఠశాల కూడా కార్పొరేట్ స్కూల్ కు దీటుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. గతంలో పాఠశాలలో కనీసం బాత్ రూం లు కూడా నాణ్యంగా ఉండేవి కాదని మండిపడ్డారు. ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోదించడం చంద్రబాబుకు ఇష్టం లేక అనేక రకాలుగా బురద జల్లుతున్నరని, ఇంకా మీ తప్పుడు ప్రచారాలు, అవాస్తవపు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని పేర్కొన్నారు. పాఠశాల పునఃప్రారంభం రోజున కిట్లు పంపిణీ చేస్తున్న తీరును చూస్తుంటే ప్రతి ఒక్క విద్యార్థి పట్ల ముఖ్యమంత్రికి ఉన్న శ్రద్ద ఎలాంటిదో తెలిసిందన్నారు. ఏ తల్లితండ్రికి పిల్లల చదువు బారం కాకుండా చదువుకు కావాల్సిన బూట్లు, స్టేషనరీ, యూనిఫాంలు అందించారని, అంతే కాకుండా ప్రతి విద్యార్థి ఆరోగ్యం లక్ష్యంగా గోరు ముద్ద పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ మీడియం సౌకర్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజబాబు, నగరాల చైర్ పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ, 5,6,7 వైసీపీ అధ్యక్షులు పోతిన హనుమంతరావు, బొట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్ళా సూరిబాబు, వాండ్రాశి రవి, సంజీవ్ యాదవ్, పిళ్ళా రమణ, లోహిత్, ఉపాధ్యాయాలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# పార్టీ అభివృద్ధిలో కళాకారులు పాత్ర కీలకం

- అభివృద్ధి సంక్షేమంపై ప్రతి ఒక్కరికి కళల ద్వారా అవగాహన కల్పించాలి
- కల్చరల్ విభాగం సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డి






తాడేపల్లి (విజయభాను న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కళాకారుల పాత్ర కీలకంగా ఉందని రాష్ట్ర అనుబంధ విభాగాల ఇన్చార్జ్, ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఏపీ లోని 13 జిల్లాల వైకాపా కల్చరల్ విభాగం అధ్యక్షులు ఎంపీ విజయ సాయిరెడ్డితో మంగళవారం తాడేపల్లిలో సమావేశ మయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కళాకారులతో ప్రతి వార్డులో కల్చరల్ వింగ్ పాత్ర ఉండాలని ఈ సమావేశంలో సూచించారు. ఏపీలో సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమంపై ఇంటింటికి చేరే విధంగా ప్రచారం చేయాలని కోరారు. మళ్లీ జగనన్న పాలన రావాలని జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ చూడాలని అందుకుగాను కళాకారుల పాత్ర ఎంతైనా అవసరమని ఈ సమావేశంలో కళాకారులతో విజయ్ సాయి రెడ్డి సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ వంగపాడు ఉష, రీజనల్ కోఆర్డినేటర్ కోఆర్డినేటర్ మారుతి ప్రసాద్, విశాఖ జిల్లా అధ్యక్షురాలు బయ్యవరపు రాదా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ కళాకారులు హాజరయ్యారు.

# గ్రామ దేవతల పండగలు సనాతన ధర్మానికి ప్రతీకలు

– శ్రీ కనక దుర్గ అమ్మవారి జాతర మహొూత్సవ లో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): హిందూ సనాతన ధర్మానికి గ్రామదేవతల పండగలు ప్రతీకలని ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఇసుకతోట గ్రామంలో కొలువుతీరిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమాంబ పండుగ వార్షిక మహొూత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి గర్భాలయంలో ఆలయ అర్చకులు కుంకుమార్చన చేసి, తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం శ్రీ కృష్ణ ఉమామహేశ్వర సాయి దుర్గ యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు వంశీకృష్ణ కి ఆలయ సంప్రదాయం ప్రకారం సాలువ వేసి సన్మానించారు. కార్యక్రమంలో వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి జాతర ఎంతో ఘనంగా నిర్వహించబడుతుందని అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించుటకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడూ వుంటాయని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు ఈగల శివ ,లింగేష్ ,బొట్ట శివ, పల్లా దుర్గ లింగెష్, శ్రీను, నాయుడు, రమణ,అప్పలరాజు స్థానిక వైసీపీ మహిళా అధ్యక్షురాలు పోలరత్నం, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం సీతం పేట లో కనకమ్మ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో సంతోష్ , సురేష్, హరి, గంగరాజు ,అప్పారావు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేయండి

సీఎం జగన్ పేర్కొన్నారు.

అదే విధంగా ఉద్యోగులకు సంబంధించి కేబినెట్ నిర్ణయాలన్నీ కూడా 60 రోజుల్లోగా అమల్లోకి రావాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఎక్కడా జాప్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, డైలీ వేజెస్ కేటగిరీ ఉద్యోగులను కూడా ఆప్కాస్ పరిధిలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు.

## ఏపీ ఇంటర్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ రిజల్ట్స్ వెల్లడి

రాష్ట్రంలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ జనరల్/వొకేషనల్ సప్లిమెంటరీ–ఇంప్రూవ్ మెంట్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 4 లక్షల మందికి పైగా హాజరయ్యారు.

# జమ్మూలో భూకంపం.. దిల్లీలోనూ ప్రకంపనలు

భూమి కంపించినట్లు పాకిస్థాన్ వాతావరణ శాఖ వెల్లడించింది. మధ్యాహ్నం 1.04 నిమిషాలకు ఇది సంభవించిందని.. తూర్పు కశ్మీర్లో 10కి.మీ లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు పేర్కొంది. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్లలో భూకంప తీవ్రత కనిపించింది. దీంతో ఇస్లామాబాద్తో పాటు అనేక ప్రాంతాల్లో భయభ్రాంతులకు గురైన ప్రజలు.. ఇళ్లనుంచి బయటకు పరుగులు తీసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అయితే, ప్రాణ, ఆస్తినష్టానికి సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదని తెలిపింది. పాకిస్థాన్లో స్వల్ప భూ ప్రకంపనలు తరచుగా సంభవిస్తుంటాయి. 2005లో సంభవించిన భారీ భూకంపం దాటికి మాత్రం 74వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

# 'అవినీతి ఎక్కడ జరిగిందో అమిత్ షా, నడ్డాలు చెప్పలేకపోయారు'

పార్టీతోనూ వైఎస్సార్సీపీ పొత్తు పెట్టుకోదని, చంద్రబాబు ట్రాప్లో అమిత్ షా పడతారా బాబు ట్రాప్లో పడాల్సిన అవసరం బీజేపీకి ఉంటుందా అని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి. ఎన్నికల కోసం అన్ని పార్టీలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటాయని, విశాఖకు కచ్చితంగా పరిపాలన రాజధానిని తరలిస్తామని ఎంపీ విజయసాయిరెడ్డి మరోసారి స్పష్టం చేశారు.రెండేళ్ల కిందటే పరిపాలన రాజధానిగా కావాల్సిన ఆఫీస్లు గుర్తించామని, బాబు ప్యాకేజీతో సంబంధం లేకుండా రూ, 10,400 కోట్ల రెవెన్యూ లోటు సాధించామన్నారు. కేబినెట్ ఆమోదం తర్వాత పోలవరానికి నిధులు వస్తాయన్నారు. ఎన్నికల్లోపు ప్రతీ కార్యకర్తను సంతృప్తి పరుస్తామని, చంద్రబాబు మిని మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని, నవంబర్లో ఇతర రాష్ట్రాల హామీలను కాపీ కొట్టి చంద్రబాబు పార్ట్–2 మేనిఫెస్టో ఇస్తారేమో అని సెటైర్ వేశారు విజయసాయిరెడ్డి.

# పవన్ వ్యాఖ్యలతో ఆసక్తికరంగా ఏపీ రాజకీయాలు

అప్పగించామన్నారు. యూత్ వింగ్తో ప్రారంభించి ఇక్కడివరకు వచ్చామన్నారు. అయితే ప్రజల అభిమానం సంపాదించుకోవడం కష్టమని, ప్రతి ఒక్కరూ ఐడెంటిటీని కాపాడుకోవాలన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీ చాలా బలమైన పార్టీగా ఎదుగుతుందన్నారు. తాను ఆశామాషిగా రాజకీయం చేయడానికి రాలేదని అన్న ఆయన.. సిద్ధాంతం కోసం పనిచేస్తున్నానన్నారు. జనసేనాని పవక్ కల్యాణ్ దూకుడు పెంచారు. తెలుగు రాష్ట్రాల్లో కార్యకలాపాలు విస్తరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణలో కూడా పార్టీ కార్యకలాపాలు విస్తరించాలని నేతలకు సూచిస్తున్నారు. తెలంగాణలో ఏ పార్టీతో పొత్తు ఉండదని ఒంటరిగా ఎన్నికలకు సిద్ధమవ్వాలని నేతలకు సూచించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడలో ప్రజానీకానికి జనసేన అండగా నిలవాలని పవన్ సూచించారు.

తెలంగాణలో సయితం జనసేన బలమైన శక్తిగా మారుతుందన్నారు. ఉనికిని కాపాడుకుంటూ బలమైన భావజాలానికి కట్టుబడి ఉంటే మంచి వాటంతట అదే వస్తుందని పవన్ కల్యాణ్ అన్నారు.

# సుమారు 40 వేల మంది అర్హులైన వారి ఓట్లను తొలగించడం అన్యాయం



ఓట్లు తొలగించకున్నా, కేవలం 2023 జనవరి నాటికి విడుదల చేసిన జాబితాతో పాటు 2023 మే నాటికి వచ్చిన జాబితాను పరిశీలిస్తే సుమారు 10వేలకు పైగా ఓట్లను తొలగించినట్లు మా దృష్టికి తీసుకురావటం జరిగింది. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. విశాఖ తూర్పు నియోజక వర్గం పరిధికి సంబంధించి ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై తమరి ఉంచి, కొన్నింటిని తొలగించటం జరిగింది. దీని ప్రకారం ఓటర్ల జాబితాను రూపొందించిన సమయంలో అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని మార్చి 24న చీఫ్ ఎలక్ట్రోల్ అధికారి గారికి కూడా ఫిర్యాదు చేయటం జరిగింది. ఇప్పటి వరకు నేను ఇచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యలపై ఎలాంటి సమాచారం. అందించ లేదు. నియోజకవర్గం పరిధిలో గత నాలుగేళ్లుగా పరిశీలిస్తే అనేక ఓట్లను తొలగించారు. 2019 నుంచి ప్రతీ సంవత్సరం ముసాయిదా, తుది జాబితా ప్రకారం ఈ దృష్టికి కూడా తీసుకు రావటం జరిగింది. తమరు మరోసారి ఓటర్ల జాబితాను పునఃపరిశీలన చేసి పూర్తి స్థాయిలో తుది జాబితాను విడుదల చేయాలని కోరుతున్నాను. ఓటర్ల జాబితా పరిశీలన, సవరణల విషయమై నిర్లక్ష్యంగా వ్యవహరించి అనేక మంది ఓటర్లను తొలగించిన సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో దాడులు

విశాఖపట్నం, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ బృందాలుతో మంగళవారం దాడులు నిర్వహించి సుమారు 51 దుకాణాల నుండి 91.3 కేజీల ప్లాస్టిక్ తో పాటు రూ.1.05 లక్షల అపరాధ రుసుం వసూలు చేశారని అదనపు కమిషనర్ తెలిపారు.

విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి కమిషనర్ ఎంతో ప్రయత్నిస్తున్నారని అదనపు కమిషనర్ తెలిపారు. నగర పరిధిలో చిన్న, పెద్ద దుకాణదారులు నిషేధిత ప్లాస్టిక్ ను అమ్మడం, వాడడం చేసినట్లయితే అపరాధ రుసుముతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

IN THE HONOURABLE COURT OF THE IIND ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE: AT VISAKHAPATNAM

D.V.C.NO. 178 OF 2022

BETWEEN:

Greeshma Ande, wife of Yashwanth Ande, Hindu, aged 23 Years, residing at D.No.6-172/1, Old Naidu Quarters, Gopalapatnam, Visakhapatnam. ... Petitioner/Complainant

AND :

**1.** Yashwanth Ande Son of A. Gnaneswara Rao, Hindu, aged 35 years, Business, residing at D.No.55-9-14, MMTC Colony, Seethammadhara, Visakhapatnam.

**2.** A. Gnaneswara Rao, father name not Known to the complainant, Hindu, aged about 65 years, residing rest -do-

**3.** Smt. Ande Indira W/o A. Gnaneswara Rao, Hindu, aged about 56 years, residing at rest -do-

**4.** Smt. Manjusha Rao, Wife of Trilok Naidu, Hindu, aged about 33 years, residing at Aveedi Anuram Mansion, 2018, Ganapathi Enclave Layout Akshay Nagar 5th cross Road, Main Talalkveri Road, Bangalore. ...Respondents

**Notice To the Respondents No.2 and 3 :**

**R.2.** A. Gnaneswara Rao, father name not known to the complainant, Hindu, aged about 65 years, residing D.No.55-9-14, MMTC Colony, Seethammadhara, Visakhapatnam.

**R.3.** Smt. Ande Indira, W/o A. Gnaneswara Rao, Hindu, aged about 56 years, residing at rest -do-

**PUBLICATION / NOTICE**

Please take notice that the above numbered DVC case was filed by the complainant against Respondents for seeking: a) To direct the 1st Respondent to pay Rs.20,000/- per month to the complainant towards maintenance, shelter, food and clothing from the date of filing of this petition, b) To direct the Respondents to return the dowry amount of Rs.10,00,000/-, Adapaduchu lanchanam which was given to the 4th Respondent herein an amount of Rs.1,00,000/- Gold Ornaments of 4 Tulas to the 1st Respondent, Silver articles, Saare Saamanulu worth of Rs. 4,00,000/-, c) To direct the Respondents to pay an amount of Rs. 15,00,000/- towards mental agony for harassment which meted out by the respondents both physically and mentally, d) To prohibiting the respondents from causing violence to the complainant and direct the Station House Officer, to assist in the implantation of the protection order that may be passed in favour of the complainant, e). To restrain the respondent from selling the gold ornaments and other belongs which is in the custody of the respondents and, f). To impose any additional conditions or pass any such orther relief or reliefs.

The same was stands posted for your notice and appearance, **on 10-07-2023 at 10.30 a.m.** and to filed objections/claim what so ever, in person or through Advocate, failing which, the Hon'ble IInd Addl. Chief Metropolitan Magistrate Court, Visakhapatnam, the matter will be decided in your absence.

( BY ORDER OF THE HONOURABLE COURT )

BHAMIDIPATAI RAMESH BABU

N.AMARAVATHI

Advocates

Visakhapatnam-530048.

Mob: 9849234984 & 9542567999


## ఈనెల 19 నుంచి 29 వరకు

## సుభద్రా జగన్నాథస్వామి కళ్యాణ రధోత్సవములు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : ఈనెల 19 నుంచి 29 వరకు శ్రీ సుభద్రా జగన్నాథస్వామి కళ్యాణ రధోత్సవములు ఘనంగా నిర్వహించనున్నట్లు భీమిలి,శ్రీ జగన్నాథ స్వామి దేవాలయం సింగిల్ ట్రస్టీ రొంపిచర్ల .సింగరాచార్యస్వామి, వంశపార పర్య అర్చకులు ఆర్.లక్ష్మీ నరసింహ ప్రసాద్ లు తెలిపారు. 19 న నేత్రోత్సవం, 20 వార్షిక తొలిపూజ, 21 న మత్స్యవతారం ,22 న శ్రీ కూర్మావతారం, 23 న వరహా వతారం,24 శ్రీ నరసింహావతారం, 25 న శ్రీ వామనావతారం, 26 న శ్రీ పరశురామావతారం, 27న శ్రీ రామావతారం, 28 న శ్రీ కృష్ణావతారం, 29న శ్రీ వైకుంఠ నారాయణం నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## త్రాగునీటి సరఫరా సమయంలు మార్పు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : తగరపువలస వెంక టేశ్వర మెట్ట పై ఉన్న 1800 కె.ఎల్ రిజర్వాయర్ రిఫేర్ కావడంతో రిఫేర్ పూర్తి అయినంత వరకు త్రాగునీటి సరఫరా సమయం మార్చుతున్నట్లు భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి.రాము తెలిపారు. తగరపువలస ఏరియా లో గతంలోఉదయం 5.30 నుంచి 10.30 వరకు సరఫరా అయ్యేదనీ,ఇప్పుడు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంట ల వరకు, భీమిలి,భీమిలికి సంబంధించిన అనుబంధ ప్రాంతాలలో గతంలో ఉదయం 5 నుంచి 7.30 మధ్యలో ఇవ్వగా,ఇప్పుడు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మార్పునకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## గిరిజన ఎంపీపీపై దాడి చేసిన వారిపై

# కేసు నమోదు చేయాలి

### ఎంపీపీ ల సంఘం గిరిజన విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు

### శెట్టి నీలవేణి డిమాండ్



అనంతగిరి విజయభాను న్యూస్, : అనంతగిరి, కాకి నాడ జిల్లా రౌతులపూడి మండ లానికి చెందిన గౌరవ మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి మ్రైపైలి దాడికి పాల్పడ్డ గిరిజనే తరులపై ఎస్టీ ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంపీపీల సంఘం ఎస్ టి విబాగా రాష్ట్ర అధ్యక్షు రాలు శెట్టి నీలవేణి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రౌతులపూడి ఎంపీపీ లివిజయలక్ష్మి గిరిజన తెగ మహిళగా కాగా ఆమెకు మండలాధ్యక్షురాలుగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చైర్మన్ గా వ్యవహరి స్తున్నారు. అటువంటి ఆమెను పిహెచ్ సి ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోగా దానిని ప్రశ్నించిన ఎంపీపీ గారిపై దాడికి పాల్పడడం ఎంతవరకు సమంజసం అని లినీలవేణిలి ప్రశ్నించారు. గిరిజన తెగకు చెందిన మహిళ ఎంపీపీ స్థానంలో ఉన్నప్పటికీ ఆమెకు దక్కాల్సిన ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వకపోగా ప్రశ్నించడానికి తట్టుకోలేక దాడులకు పాల్పడడం రాజ్యాంగాన్ని అపహాసం చేసినట్లేనని లినీలవేణిలి మండిపడ్డారు. విజయలక్ష్మి పై దాడికి పాల్పడిన వారిపై బేషరతుగా కేసు నమోదు చేసి కఠిన శిక్ష పడేలా పోలీస్ యంత్రాంగం సహకరించాలని కోరారు. ఆమెపై దాడిని ఖండిస్తూ బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో జిల్లా ఎంపీపీ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆ కార్యక్రమానికి ఎంపీపీ లందరూ హాజరు అవ్వాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.ఈ దాడిపై ఎంపీపీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌరవనీయులు మేకల హనుమంతరావు నేతృత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె తెలిపారు.

## శ్రీ నూకాలమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : భీమిలి గ్రామ దేవత శ్రీనూకాలమ్మ అమ్మవారి ఆలయంలో కీర్తిశేషులు చౌదరి సత్యారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గుడి ప్రాంగ ణంలో ప్రతీ మంగళవారం అన్నదాన కార్యక్రమం లో భాగంగా ఈరోజు 3 వ వారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ వాసుపల్లి కొండబాబు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు చౌదరి సత్యరాజ్,చౌదరి వెంకటేష్ లు మాట్లాడుతూ నూకాలమ్మ తల్లి దర్శనానికి వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం అనంతరం అన్నదాన టోకెన్లు ఇవ్వబడుననీ,భక్తులు వినియోగించు కోవాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు మైలపల్లి. లక్ష్మణరావు కోనాడ రాజశేఖర్, సందీప్, సూరి, అడిదం అంజనీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేసిన

## సర్పంచ్ చింతకాయల



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ లో మంగళవారము జడ్ పి హైస్కూల్, మరియు మండల పరిషత్ పాఠశాల ముత్యాలమ్మపాలెం, దిబ్బపాలెం ,జాలారిపేట గ్రామాలలో జరిగిన జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు పాల్గొని కిట్లు పంపిణీ చేసారు..

ఈ సందర్భంగా మాట్లాడుతూ వరుసగా నాలుగవ ఏడాది విద్యా వ్యవస్థలో విప్లవ మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తూవిద్యార్థులు అందరూ కూడా సద్వినియోగం చేసికోని ఈ విద్య సంవత్సరాన్ని దిగ్విజయంగా పూర్తి చేయవలసినదిగా కోరినట్లు అని కొనియాడారు.

ఈ కార్యక్రమం లో...

పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు పంచాయతీ కార్యదర్శి సోమినాయుడు మండలం కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు, వార్డ్ మెంబర్ ఒలిశెట్టి పోలమ్మ, గ్రామ నాయకులు ఒలిశెట్టి తాతా రావు మరియు సచివాలయం సిబ్బంది స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు...

# జగనన్న విద్యా కిట్లు

# నిరుపేదలకు ఒక గొప్ప వరం




పరవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 79 వ వార్డ్ లంకలపాలెం హైస్కూల్ లో విద్యార్థుల కు మంగళవారం జగనన్న విద్యాకానుక కిట్లను ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు చేతుల మీదగా విద్యార్థు లకు పంపిణీ చేశారు... ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వరుసగా 4 వ ఏడాది జగనన్న విద్యా కానుక కిట్లను పాఠశాల ప్రారంభం రోజునే రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్ పంపిణీ చేస్తునట్టు తెలిపారు.. ఈ పథకం కోసం జగనన్న ప్రభుత్వం రూ.1042.53 కోట్లు ఖర్చు చేసింది అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో వార్డ్ సీనియర్ నాయకులు సుందరపు అప్పారావు, వార్డ్ యూత్ ప్రెసి డెంట్ కర్రి నరసింగరావు, సచివాలయ కన్వినర్ యలమర్తి వెంకటరావు, హెచ్ఎంరౌతు నాగేశ్వరావు మరియు పాఠశాల ఉపాధ్యా యలు, విద్యార్థులు పాల్గొన్నారు..

## వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు పంచకర్లకు జన్మదిన శుభాకాంక్షలు



గాజువాక (విజయభాను న్యూస్): జీవీఎంసీ 87 వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో విశాఖపట్నం వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు కు మంగళ వారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 87 వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయ కులు మాట్లాడుతూ పంచకర్ల రమేష్ బాబు ఎన్నో ఉన్నత పదవులు పొందాలని,అష్టైశ్వర్యాలు, ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిం చాలని ఆకాం క్షించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామో దర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, గుంట్ల శ్రీను, ప్రగడ రాము, ఎస్ ఈశ్వరరావు, జాజుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పి.బోనంగిలో

## సాయి మందిరం నిర్మాణానికి శంకుస్థాపన



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పి బోనంగి పంచాయతీలో స్థానిక సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ మరియు ఎలక్ట్రికల్ యూత్ మరియు గ్రామ ప్రజలు ఏకాభిప్రాయంతో నూతనంగా శ్రీ శిరిడి సాయిబాబా మందిరం నిర్మించడానికి సంకల్పించడం జరిగినది. వేద పండితులు శ్రీ రామాచార్యులుతో సోమవారం ఉదయం 7 గంటల 20 నిమిషాలకు శంకుస్థాపన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానికసర్పంచ్ మాట్లాడుతూ శ్రీ శిరిడి సాయిబాబా మందిర నిర్మాణానికి ముందుగా ముందుకొచ్చి మేము శిరిడి సాయి మందిరం నిర్మించదలుచుకున్నాము మాకు సపోర్ట్ చేయమని అడిగిన పి బోనంగి ఎలక్ట్రికల్( యూత్) సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జెర్రిపోతుల శ్రీను దంపతులు, గుండు లోకేష్ దంపతులు, గొంతిన దుర్గాప్రసాద్ దంపతులు, కలిదిండి శ్రీనివాసరాజు దంపతులు, జెర్రిపోతుల రమేష్ దంపతులు, సిరపురపు బుజ్జి దంపతులు, లాలం జనార్దన్ రావు దంపతులు, బిల్లపాటి నారాయణస్వామి దంపతులు, మరియు మాజీ ఎంపీటీసీ దెక్క శ్రీనివాసరావు,కలిదిండి రామకృష్ణంరాజు, మాజీ సర్పంచ్ రాయవరపు దేవుడు, బండారు బోయన్న (కాంట్రాక్టర్), బండారు చిన్నారావు (బస్సు)మంగలా సూరిబాబు, గొంతిన రాము(వైస్ ప్రెసిడెంట్), జనపరెడ్డి హరీష్, ఎస్ పెంటారావు, కప్పరాడ శ్రీను,డి గోవింద్( ట్రాక్టర్) అఖిల ఏజెన్సీ నాయుడు (పరవాడ) మరియు శ్రీ శిరిడి సాయిబాబా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 27వవార్డులో

# “మీ కోసం మీ భరత్” కార్యక్రమం



అక్కయ్యపాలెం, (విజయభాను న్యూస్) : “మీ కోసం మీ భరత్” కార్యక్రమంలో భాగంగా 27వ వార్డులో వినాయకనగర్, శ్రీనగర్, సిమెంట్ రోడ్, అశోకనగర్, ఐ.ఎస్.బి. కాలనీ, ఎస్.సి. కాలనీ, రజక కాలనీ, చుక్క వారి వీధి, కుమ్మరి వీధి మరియు దొండపర్తి వివిధ ప్రాంతాల్లో పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి భరత్, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త గండి బాబ్జీ, 27వ వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జితో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులోను వున్న కాలనీల్లో ప్రజలు ప్రభు త్వంతో పడుతున్న అనేక సమస్యలను భరత్ దృష్టికి తీసుకువచ్చారు.

విద్యుత్ సరఫరా, తాగు నీటి సరఫరా పట్ల పడుతున్న ఇబ్బందులు చెపుతూ ప్రభుత్వ పనితీరు ఏకరువు పెట్టారు.

రాత్రిపూట విద్యుత్ సరఫరా రోజు తప్పి రోజు పూర్తిగా నిలిచిపోతుంది అని, త్రాగు నీరు సరఫరా ఒక నిర్ణీత సమయంలో ఇవ్వకపోవడం వల్ల త్రాగటానికి నీరు కూడా దొరకటం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీభరత్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే తప్పక ప్రజల కష్టాలు తీరుతాయని ఇందుకు ప్రభుత్వ మరవహడం తప్ప వేరే మార్గం లేదు అని ఆయన అన్నారు.

దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త గండి బాబ్జీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి అన్ని వర్గాల వారిని సంతృప్తి పరిచే విధంగా జనరంజకమైన మేనిఫెస్టో తయారు చేసారు అని ఇంకా అనేక సంక్షేమ పథకాలు అమలుతో పాటు రాష్ట్రాన్ని ఆదాయ మార్గంలో మొదటి స్థానంలో నిల పడమే ధ్యేయంగా టీడీపీ మేనిఫెస్టో తయారు కానుందినం8 ఆయన అన్నసరు.

## ప్రజా సమస్యలకు పరిష్కారమే లక్ష్యంగా

## జనసేన వారాహి యాత్ర



కాకినాడ (విజయభాను న్యూస్) : ప్రజా సమస్యలను వింటూ వారి నుండి ఫిర్యాదులను చేపడుతూ వాటికి పరిష్కారం చూపించే దిశగానే తమ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఉంటుందని జన సేన పార్టీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పార్టీ పిఏసి సభ్యులు ముత్తా శశిధర్, పంతం నానాజీలు తెలిపారు. మంగళవారం కాకినాడలోని హెలికాన్ టైమ్స్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ జన సేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ప్రారంభం అని ప్రకటించిన వెంటనే జనసేన సైనికులు, వీర మహిళలు, ప్రజలు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నా రన్నారు. 14 వ తేది ఉదయం 9 గంటలకు అన్నవరంలో సత్యనారాయణ స్వామీ దర్శనం అనంతరం సాయంత్రం 5 గంటలకు కత్తిపూడిలో వారాహి వాహనం నుండి బహిరంగ సభ నిర్వహించి వారాహి యాత్రకు అంకురార్పణ చేస్తారని తెలిపారు.

స్థానికంగా ఉండే సమస్యలు, చేతి వృత్తులు వారు ఎదుర్కుంటున్న సమస్యలను తెలుసుకుని, మత్స్య కారుల సమస్యలు గ్రహించి జనవాణి కార్యక్రమం ద్వారా అర్జీలు తీసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ సమస్యల పరిష్కారానికి వారాహి వాటికి సంబంధించి మాట్లాడతారన్నారు. కాకినాడ జిల్లా తొలిసభ కత్తిపూడి అనంతరం కాకినాడ, మమ్మిడివరం, పి గన్నవరంలలో రోడ్షోల ద్వారా యాత్ర సాగుతుందని తెలియజేశారు. వారాహి నుండి ప్రసంగించే సభలకు యాత్ర కార్యక్రమాలకు వేలాది మంది వాలంటరీ , సెంట్రల్ నుండి కొన్ని కమిటీలు, మీడియా కమిటీ, వాలంటరీ కమిటీ, జిల్లాలో ఉన్న అన్ని శక్తులు ఉపయోగించి వారాహి యాత్ర విజయవంతం చేయడానికి కార్యచరణ సిద్ధం చేశామని తెలిపారు. పోలీస్ శాఖ నుండి యాత్రకు సంబందించి అన్ని అనుమతులు కోరుతూ ఇప్పటికే జిల్లా ఎస్పీని కోరామని, పోలీస్ శాఖ నుండి అన్ని అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. యాత్ర సంపూర్ణంగా విజయవంతం చేసేలా కార్యచరణ చేసేలా అందరు సమిష్టిగా జన సేన నాయకులు, సైనికులు కృషి చేయాలని పిలుపు దుర్గేష్, శశిధర్, నానాజీలు పిలుపునిచ్చారు.

# విజయభాను సంపాదకీయం

## చంపుకొనే ప్రేమలెందుకు?

నిజమైన ప్రేమ అజరామరమైనది. అది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందన్నమాట తప్పని రుజువౌతోందా? అంటే అవుననే నిరూపిస్తున్నాయి ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు.గత కొన్నాళ్లగా మనదేశంలో ప్రేమికుల చేతుల్లో ముక్కలు,ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాండ్ల శరీర భాగాలు దీన్నే నిరూపిస్తున్నాయి.

నిజమైన ప్రేమ అజరామరమైనది. ది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందన్నమాట తప్పని రుజువౌతోందా? అంటే అవుననే నిరూపిస్తున్నాయి ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు.గత కొన్నాళు గా మనదేశంలో ప్రేమికుల చేతుల్లో ముక్కలు,ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాండ్ల శరీర భాగాలు దీన్నే నిరూపిస్తున్నాయి. ప్రేమ తమకు దక్కనప్పుడు త్యాగాన్ని కాదు..ద్వేషపు విషాన్ని విరజిమ్ముతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది.

గతేడాది నవంబరులో ఢిల్లీలో జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుందాం. శ్రద్ధావాకర్, ఆఫ్తాబ్ ఒకరినొక రు ప్రేమించుకొన్నారు. అయితే వారి కుటుంబా లు ఒప్పుకోకపోవడంతో అది పెండ్లికి దారితీయలేదు. దీంతో శ్రద్ధా వాకర్ తన తల్లిదండ్రులను కాదనుకొని తన ప్రియుడైన ఆఫ్తాబ్‌నే జీవిత సర్వస్వంగా భావించి అతనితో వెళ్లిపోయింది. నాలుగేండ్ల పాటు ఇద్దరూ సహజీవనం చేశారు. ఆ సమయంలో తనను పెండ్లి చేసుకోవాలని ఒత్తి డి తీసుకురావడంతో పెండ్లి ఇష్టంలేని ఆఫ్తాబ్ ఆమెను వదిలించుకోవడానికి హంతకుడిగా మా రాడు. శ్రద్ధను 35 ముక్కలుగా నరికి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడు. దీనికి కొనసాగింపుగా పంజాబ్‌లో యూపీలో, బీహార్‌లో ఇలాంటి హేయమైన సంఘటనలే జరిగాయి. ఇటీవల ఢిల్లీలో మరో పదహారేండ్ల బాలికను ఆమె ప్రియుడు 34 కత్తిపోట్లతో అత్యం త కిరాతకంగా హత్య చేసిన వైనం ఆందోళన కలిగిస్తున్నది.

### విఫలప్రేమలు ఇప్పటివేం కాదు..

దేవదాసు–పార్వతి, హీర్–రాంజా, సలీం–అనార్కలి. రోమియో.–జూలియట్‌ల ప్రేమకథ లు మనకు తెలిసినవే. ఈ కథల్లో పేమను త్యాగం చేసి ప్రేమ అనే పదానికి జీవం పోసిన ఉదంతాలే కనిపిస్తాయి. లేదంటే ప్రేమకోసం ఇద్దరూ తమ ప్రాణాలను త్యాగం చేసిన సందర్భాలే కనిపిస్తా యి. అదే విధంగాప్రేమలో మోసపోయి తమ ప్రేమికుల ఎడబాటును తట్టుకోలేక ఇద్దరిలో ఎవ రో ఒకరు బలవన్మరణాలకు పాల్పడిన ఘటన లూ ఉన్నాయి.

ఇక కొన్ని ప్రేమలు పరువు హత్యలకు దారి తీసిన సందర్భాలున్నాయి. తక్కువ కులం వారిని ప్రేమించారనే నేపంతో అమ్మాయి తల్లిదండ్రులు సదరు అబ్బాయినో, లేదా వారి అమ్మాయినో, మరికొన్ని సందర్భాల్లో ఇద్దరినో కడతేరుస్తున్నారు. వీటన్నింటికి భిన్నంగా ఇప్పు డు ప్రేమికులే ఉన్మాదులుగా మారుతున్నారు.

ఈతరం ప్రేమికులు తమ ప్రేమ విఫలమైనప్పుడు మృగాలుగా మారుతున్నారు. తమ ప్రి యురాండ్లను ముక్కలుగా నరికి చెట్టుకో, పుట్ట కో పడేస్తున్నారు. ఇలాంటి ఘోరాలలో వారి మానసిక స్థితిని అంచనా వేసే క్రమంలో తల పండిన సైకాలజిస్ట్‌లకే వెన్నులో వణుకుపుడుతున్న సందర్భాలు లేకపోలేదు.నాలుగైదేండ్లు తమతో సహజీవనం తర్వాత ఓ మనిషి తన జీవన సహచరిని చంపాలన్నంత కోపం ఎందుకొస్తున్నది. కొన్ని సందర్భాల్లో శరీరభాగాల్లో కొన్నింటిని ఇంట్లోనే ఉంచుకొని ఇతర పనులు చేసుకోవడమో, మరో అమ్మాయితో గడపడమో చేస్తున్నారంటే వారి మానసిక స్థితిని అర్థం చేసుకోవచ్చు.

ఈ మధ్య కాలంలో ఇలాంటి కిరాతక ప్రవృత్తి ప్రేమికుల నుంచి వివాహేతర సంబంధాల వలలో చిక్కుకున్న వారికి వ్యాపిస్తున్నది. తమ అక్రమ లైంగిక సంబంధాలను కప్పి పుచ్చుకోవడానికి తమ జీవిత భాగస్వాములను సైతం ఆనవాళ్ళు దొరకకుండా చేస్తున్నారు. ఈ విషయంలో ఆడవారి పాత్రే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఈ నేపథ్యంలో వారిలో ఈ అమానవీయ రాక్షస ప్రవృత్తిని కలిగిస్తున్నదెవరో తెలుసుకోలేక పోతే పరిస్థితులు మరింత విషమించి పోయే ప్రమా దం లేక పోలేదు.

ఇలాంటి హేయమైన నేరాల పరిశోధనలో భాగంగా సంబంధిత అధికారులు నిందితులను ఇంటరాగేట్ చేస్తునప్పుడు అనేక ఆందోళనకరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. వెబ్ సిరీస్, నెట్ ఫ్లిక్స్, ఓటీటీల్లో వస్తున్న క్రైమ్ సీరియళ్లే తమకు ప్రేరణ అనీ, ఇంటర్నెట్ ద్వారా మానవ శరీరాన్ని ము క్కలుగా ఎలా చేయవచ్చో అనేక సార్లు చూడడం ద్వారానే చేయగలిగామని చెప్పడం గమనార్హం. అలా చేయడానికి అవసరమైన ధైర్యాన్ని కూడ గట్టుకోవడానికి వారికున్న మద్యం, మత్తు పదార్థాల అలవాటు వెన్నుదన్నుగా నిలుస్తోందని నేరస్థుల నేర చరిత్ర ఋజువు చేస్తున్నది.

### ఈ రాక్షస క్రీడను ఆపేదెవరు?

మనిషి తోటి మనుషులను అత్యం త హేయమైన రీతిలో హత్య చేయడంలో ఆంతర్యమేమిటీ?.. మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరకడానికి వారి మెంటల్ డిజార్డరే కారణమేమోననే అంశంపై మానసిక వైద్యు ల చేత సమగ్ర అధ్యయనం చేయించాలి. తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పిల్లల మానసిక స్థితి, లైంగిక ప్రవర్తనను గమనించాలి.

# రాష్ట్ర మంత్రులు మాటల్లో వాస్తవాలు లేవు

- రాష్ట్ర రాజకీయాలపై కేంద్ర మంత్రులు స్పష్టమైన ప్రకటనలు చేశారు
- ఏపీలో పగలు,రాత్రి తేడా లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారు
- ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి చేసిన అభివృద్ధిని వివరిస్తాం
- అమిత్ షా సదస్సు ఘనవిజయం జివిఎల్ నర్సింహారావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలన సందర్భంగా ఆదివారం విశాఖ లో నిర్వహించిన సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా స్పష్టమైన రాష్ట్ర రాజకీయాల పై మాట్లాడారని దానిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర మంత్రులు మాట్లాడుతున్న మాటల్లో వాస్తవం లేదని రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నరసింహారావు అన్నారు. మంగళవారం ఉదయం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అద్వర్యం లో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ జాతీయ నాయకులకు అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటించి అక్కడి సమస్యల పై మాట్లాడే హక్కు ఉంటుందని ఈ క్రమం లోనే ఆదివారం అమిత్ షా సభ 4 ఏళ్ల తర్వాత విశాఖలో నిర్వహించామని ఈ సభ కు 40 వేల మంది ప్రజలు హాజరై విజయవంతం చేసారని అన్నారు. అదేవిధంగా దానికి ఒక రోజు ముందు బిజెపి జాతీయ నాయకులు శ్రీకాళహస్తి లో జరిగిన సభలో రాష్ట్ర రాజకీయాల పై స్పష్టమయిన ప్రకటనలు చేసారాణి అన్నారు. ఈ సభల్లో మోడీ 9 ఏళ్ల పాలన లో ఆర్థిక శక్తి గా ఎలా ఎదిగింది, తీవ్రవాద నిర్మూలన , మౌలిక సదుపాయాల కల్పన , సంక్షేమ పథకాలు, డిజిటల్ ఇండియా, ల పేరుతో దేశాన్ని ప్రపంచ పటంలో ఒక అద్భుత శక్తి గా తయారు చేశామని వీటినే ప్రధానం గా తమ సభల్లో ప్రస్తావించడం జరిగిందని అన్నారు. ఇక ఆంధ్ర రాష్ట్రం విషయానికి వస్తే గడిచిన 9 ఏళ్లలో దేశంలో ఈ రాష్ట్రానికి లేని విధంగా 15 జాతీయ విద్య సంస్థలను నెలకొల్పమని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి చేసిన అభివృద్ధిని ఇంటింటి ప్రచారం చేయనున్నట్టు ఆయన తెలిపారు ఈ నెల 20 నుండి 30 వరకు రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి గతంలో 9 ఏళ్ల లో చేసిన అభివృద్ధిని వివరిస్తామని అంతేకాకుండా జాతీయ రహదారుల 4000 కిలోమీటర్ల నుండి 9000 కిలోమీటర్లకు అభివృద్ధి చేసి 3 లక్షల కోట్లు వెచ్చించడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఏం చేసిందో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏం చేసిందో రాష్ట్ర మంత్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనిపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర మాట్లాడుతూ పక్క రాష్ట్రం తెలంగాణలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం రాత్రులు పగలు తేడా లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారని దీనిపై వెంటనే చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందేలా ప్రభుత్వం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు

**భూ కుంభకోణాలు పెరిగాయి....**

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ**

వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో భూ కుంభ కోణాలు తీవ్రంగా పెరిగాయని రెండుసార్లు సిట్ ఇచ్చిన నివేదికలను బహిర్గతం చేయకుండా భూకబ్జాదారులను వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కాపాడుతుందని రానున్న ఎన్నికల్లో ఈ విషయంపై సమగ్ర నివేదిక తయారు చేసి బయటపెడతామని అన్నారు. నిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యల పై స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం ఏనాడూ వైఎస్ఆర్సీపీకి అండగా లేదని బిజెపి అండ్ తమకు ఉందని వైయస్సార్సీపి మరియు జగన్మోహన్ రెడ్డి భ్రమ పడుతున్నారని అని వ్యాఖ్యానించారు అదేవిధంగా ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు మానుకోవాలని ఆయన హితోపలికారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన నిధులకు సంక్షేమ పథకాలకు తమ స్టిక్కర్లు వేసుకుని ప్రభంజనం ప్రజలను మోసం చేస్తున్నారని కిసాన్ సమాన్ పేరుతో రైతులకు ప్రతి ఏటా ఆరువేల రూపాయలు కేంద్రం ఇస్తుంటే దానిని రైతు భరోసా పేరుతో ప్రభుత్వం పథకం కింద చలామణి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు అనంతరం విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఈ నెల 10వ తారీఖున రాజకీయ వేట మొదలైందని రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలన పై ఉక్కు పాదం మోపి ఏవిధంగా బిజెపి ముందుకు వెళుతుందని రాష్ట్రంలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోతుంటే రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు తాను ప్రముఖ ఐటీ అసోసియేషన్కు ప్రతినిధిగా ఉన్నానని విశాఖపట్నం కు ఒక ఐటీ కంపెనీ కూడా రావటం లేదని ఐటీ కంపెనీలు తీసుకొస్తామని పేరుతో రాష్ట్ర ప్రజలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు అంతేకాకుండా మీడియా సంస్థలపై దాడి దాడికి పూనుకున్నారని కొన్ని మాత్రమే ప్రకటనలు ఇస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు మార్గదర్శిపై ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేయకపోయినా కక్ష సాధింపు చర్యలకు దిగారని రామోజీరావు మరియు శైలజలను మానసికంగా వేధిస్తున్నారని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి ముడుపులు చెల్లించలేక అమర్ రాజా కంపెనీ తెలంగాణ రాష్ట్రానికి తరలి వెళ్ళిపోయిందని రాష్ట్ర ఒక పక్క రాష్ట్ర అప్పుల ఊబిలో కూరుకు పోతుంటే జగన్ మోహన్ రెడ్డి అపర కుబేరుడు అవుతున్నాడని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి ధానేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి దిలీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, : మహిళా సంక్షేమంలో తెలంగాణ యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ సర్కార్ అప్పుడే పుట్టిన ఆడబిడ్డ నుంచి ఆరు పదులు దాటిన అవ్వల వరకు అందరినీ కంటికి రెప్పలా కాపాడుతుందని తెలిపారు. ఆకాశంలో సగం కాదు.. ఆమే ఆకాశం అని.. సంక్షేమంలో సగం కాదు.. ఆమే అగ్రభాగం అని వ్యాఖ్యానించారు. అమ్మఒడి వాహనమైనా.. ఆరోగ్యలక్ష్మి పథకమైనా.. నీతి ఆయోగ్ ప్రశంసల వర్షం.. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ హర్షం దక్కిందని అన్నారు.



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంక్షేమ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. భర్తను కోల్పోయిన అక్కాచెల్లెళ్లకు అన్నలా.. ఒంటరి మహిళలకు తండ్రిలా.. ఆడబిడ్డలకు మేనమామలా.. అవ్వలకు పెద్దకొడుకులా.. కొండంత అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనసారా ఆశీర్వదిస్తున్న యావత్ మహిళా లోకానికి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఆయన ట్వీట్ చేశారు.

కల్యాణలక్ష్మి కేవలం పథకం కాదుఒక విప్లవం అని తెలిపారు. ఓవైపు భ్రూణహత్యలకు బ్రేక్ వేసిందని.. మరోవైపు బాల్యవివాహాలకు ఫుల్ స్టాప్ పెట్టిందని.. ఇంకోవైపు తల్లిదండ్రుల భారాన్ని దించే భరోసా అని పేర్కొన్నారు. పదిలక్షలకుపైగా ఆడబిడ్డల పెండ్లిళ్లు చేసిన మేనమామ సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లదూరం నడిచిన మహిళల కష్టాలను మిషన్ భగీరథతో శాశ్వతంగా తీర్చిన విజన్ ఉన్న ముఖ్యమంత్రి.. కేసీఆర్ అని అన్నారు. మన అంగన్వాడీలను, ఆశా కార్యకర్తలను వెవట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించి.. దేశంలోనే అత్యధిక పారితోషికాలు ఇచ్చి గౌరవప్రదంగా జీవించే అవకాశం కల్పించారన్నారు. ఆడబిడ్డల సంక్షేమంలో మనకు ఎదురులేదని.. మహిళా సాధికారతలో తెలంగాణకు తిరుగులేదని వ్యాఖ్యానించారు.

## హుషారుగా..తెలంగాణ రన్

హైదరాబాద్, : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం గ్రేటర్‌వ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ రన్ జోరుగా.. హుషారుగా సాగింది. సినీ తారలు మరింత జోష్ నింపారు. వివిధ చోట్ల నిర్వహించిన ఈ రన్‌లో యువత పెద్ద ఎత్తున పాల్గొనగా, మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఔత్సాహికులు భాగస్వాములయ్యారు. నెక్లెస్‌రోడ్‌లో జరిగిన 2కే, 5కే రన్‌ను మంత్రులు మహమూద్ అలీ, శ్రీనివాస్‌గౌడ్ గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నటి శ్రీలీల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పీర్జాదిగూడలో జరిగిన పరుగులో మంత్రి మల్లారెడ్డి, ఎంపీ సంతోష్‌కుమార్, మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో జరిగిన రన్‌లో మంత్రి సబితాఇంద్రారెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన తెలంగాణ రన్ ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగింది. స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరుగులో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలు చోట్ల డీజే పాటలు, స్టెప్పులతో యువకుల్లో జోష్ నింపారు.

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు

సంకీర్తన



**భారత** దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

# ఘనంగా శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యుడు గంట్ల

సింహచలం(విజయభాను న్యూస్) : సింహాద్రి అప్పన్న సోదరి, అడవివరం పరిసర 14 గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన గావించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి అనుపు మహోత్సవం ఘనంగా జరిపించారు. శ్రీ పైడితల్లి, బంగారమ్మ అమ్మవార్లను

దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, సింహచలం దేవస్ధానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ఆలయ అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్ధానం తరుపున డిప్యూటీ కమిష నర్ పట్టువస్త్రాలు సమర్పించారు.

ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు తదితరులంతా ఉత్సవంలో పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.





# ఘనంగా సింహాచలం గ్రామదేవత శ్రీ పైడితల్లమ్మ పండుగ మహోత్సవం

- సింహాచలం దేవస్థానం తరుపున పసుపు కుంకుమ చీర సమర్పించిన అధికారులు ,
- అమ్మవారిని దర్శించుకున్న మంత్రిముత్తంశెట్టిశ్రీనివసరావు,
- జనాలను అలరించిన బారీ వినోదకార్యక్రమాలు



సింహాచలం :సింహాచలం గ్రామదేవత ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్యదేవతశ్రీ శ్రీ శ్రీ పైడితల్లమ్మ పండుగ మహోత్సవం ఘనంగా సంబరాలు అంబరాన్ని అంటాయి .పండుగ సందర్భంగా వేకువజామునుండే మహిళా భక్తులు అమ్మవారి ఆలయంవద్ద బారులుతీరి అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించారు . సింహాచలం దేవస్థానం తరుపున పసుపు కుంకుమ చీర అధికారులు సుజాత నరసింహరాజు పాలూరి నరసింగ రావు సమర్పించారు . పండుగ సందర్భంగా రకరకాల వేషాలతో వేషధారణలతో జనాలను అలరించారు పండుగ పురష్కరించుకొని బంధువులతో ప్రతీ ఇల్లు నిండిపోగా పురవీధులన్నీ జనకోలాహలంతో నిండింది . సాయంత్రం అమ్మవారి ఘటాలు అనుపుమహోత్సవంలో అమ్మవారితో పాటుగా మహిళాభక్తులు అమ్మావారితో బారీగా తరలిరాగా భక్తులు అమ్మవారి పసుపుకుంకుమలు ఫలపుష్పాలు అందజేసి అమ్మవారికి పుజలుచేశారు మెయిన్ రోడ్డులో ఏర్పాటుచేసిన రాజకీయపార్టీల స్టేజీలు బారీ కార్యక్రమాలతో జనాలను ఉర్రూతలూగించారు హుషారెత్తే పాటలతో ప్రత్యేక ప్రోగ్రాములతో అలరించారు పండగ సందర్భంగా క్రికెట్ టౌర్నెమెంట్లో విజేతలకు బహుమతి ప్రధానం చేసారు.

అనంతరం అమ్మవారి ఘట్టాలను శతకం పట్టునుండి అమ్మవారి ఆలయానికి చేర్చడంతో అనుపు మహోత్సవం ఘణంగా ముగిసింది పండుగ సందర్భంగా భీమిలీ ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు అమ్మవారికి దర్శించుకుని పుజలుచేశారు

# ఇకనుండి ప్రాంతీయ పత్రికలకు ప్రకటనలు

## – ఐ అండ్ పీఆర్ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి
## – కృతజ్ఞతలు తెలిపిన "పెన్"



అమరావతి (విజయభాను న్యూస్) : ప్రాంతీయ పత్రికలకు ఇకనుండి యాడ్స్ ఇచ్చేందుకు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మ విజయ్ కుమార్ రెడ్డి అంగీకరించారు. ఎన్నో కష్టాలను ఓర్చి ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న ప్రాంతీయ పత్రికల కు యాడ్స్ ఇచ్చి ఆదుకోవాలని "పెన్" జర్నలిస్ట్స్ సంఘం సమాచార పౌరసంబంధాలా శాఖ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్) సంఘ నేతలు విజయవాడ కమిషనర్ కర్యాలయంలో విజయ్ కుమార్ రెడ్డిని కలసి విజ్ఞాపన పత్రం సమర్పించారు. చిన్న పత్రికల మనుగడ ప్రశ్నర్ధకంగా ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ విషయం పై స్పందించిన కమిషనర్ చిన్న పత్రికలకు సైతం యాడ్స్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. అదే రీతిలో అక్రిడిటేషన్స్ విషయంలో చిన్న పత్రికలకు అన్యాయం జరిగిందని,ఆర్ఎన్ఐ సీనియారటి అనుసరించి , నిబంధనలు సడలించి అక్రిడిటేషన్స్ ఇవ్వాలని కోరారు.చిన్న పత్రికలకు జిల్లాలలో 1o1 అక్రిడిటేషన్స్ గతంలో మాదిరిగా ఇవ్వాలని "పెన్" రాష్ట్ర సంఘ అధ్యక్షులు బడే ప్రభాకర్ కోరారు. రెండు విషయాల్లోను సానుకూలంగా స్పందించిన కమిషనర్ అంగీకారం తెలిపారు. ఐతే ఎంపానల్ మెంట్ ఉన్న పత్రికలకు యాడ్స్ ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ విషయం పై ప్రభాకర్ స్పందించి పత్రికలు ఎంపానల్ చేసుకు నేందుకు నిబందనలు సవరించి సరళీకృతం చేసి అందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా సాను కూలంగా స్పందించి న కమిషనర్ కు సంఘ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.కమిషనర్ ను కలసిన వారిలో పెన్ రాష్ట్ర సంఘ కార్యదర్శి బద్దం సుమ ఉపేందర్ , స్టేట్ ట్రజరర్ టీవి రంగారావు తదితరులున్నారు.

# అల్లహ్ అనుమతి లభించిన వారే హజ్ యాత్రకు అర్హులు

## - హజ్ కమిటి ఛైర్మన్ గౌసల్ ఆజాం



అమరావతి (విజయభాను న్యూస్): హజ్ యాత్రకు వెళ్ళాలంటే తొలుత అల్లహ్ అనుగ్రహం ఉండాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటి ఛైర్మన్ బద్వేల్ షెక్ గౌసల్ ఆజాం పెర్కొన్నారు. నంబూరు లొని తాత్కాలిక అంధ్రప్రదేశ్ హజ్ హౌసు నుంచి మంగళవారం ఉదయం 170 మంది హాజిలు హజ్ యాత్రకు వెళ్తున్న నేపథ్యంలో జరిగిన ముందస్తు అవగహన , ఆధ్యాత్మిక సమవేశంలో అయన ప్రసంగిస్తు ప్రతి ముస్లిం జీవితంలొ స్తొమతను బట్టి హజ్ యాత్ర చెయడం ఒక విధి అని తెలిపారు. ఎంతడబ్బున్న కొందరికి హజ్ కు వెళ్లివచ్చే బాగ్యం ఉండదని , హజ్ కు వెల్లాలంటే అల్లహ్ అనుమతి తప్పనిసరి అని వెల్లడించారు . జీవితకాలమంతా ఇస్లాము సూత్రాలను కచ్చితంగా పాటిస్తు హజ్ యాత్రకు వెళ్లేవారి వితం ధన్యం అవుతుందన్నారు . హజ్ యాత్ర చేసిన వాళ్ల మంచి కోర్కెలు , విన్నపాలు అల్లహ్ యత్రలో స్వీకరించబడయన్నారు. యాత్ర నుంచి తిరిగి వచ్చాక హాజిలు స్వచ్ఛతతో కుడిన జీవితాలను కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో హజ్ కమిటి ద్వారా విజయవాడ అంతర్జాతీయ విమనశ్రేయం నుంచి హజ్ యాత్రకు వెళ్ళే అవకాశం తొలిసారిగా రాష్ట్ర హాజలకు అదృష్టంగా లభించిందన్నారు . సిఎం జగన్ మొహాన రెడ్డి అనునిత్యం తన సమీక్షల్లో హజ్ యాత్ర గురించి నివేదికలను పరిశీలిస్తున్నారన్నారు. హాజలకు ఎటువంటి అవసరం ఉన్నా తన కార్యలయంలో బాధ్యులను సంసిద్దంగా ఉంచారన్నారు. ఇప్పటి వరకు వెళ్లిన హాజిల స్థితిగతులను పర్యవేక్షిస్తున్నామన్నారు. అల్లహ్ దయ వల్ల అందరూ క్షేమంగా వెళ్ళి, యత్రాను విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగి స్వదేశానికి రావాలని దువా చేస్తున్నామన్నారు.

**హాజిల బస్సునకు ఆకుపచ్చ జెండా**

మంగళవారం హజ్ హౌసు నుంచి బయల్దేరిన ప్రయాణికుల 4బస్సులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటి ఛైర్మన్ బద్వేల్ షెక్ గౌసల్ ఆజాం, ఎమ్మెల్సి కంట్రాక్టర్ ఇషాక్ బాషా, హజ్ కమిటి సభ్యులు హాఫీజ్ మన్సూర్ , బాసిత్, ఇబాదుల్లా తదితరులు ఆకు పచ్చజెండా ఊపి విడ్కోలు పలికారు.

# ఈనెల 16 నుంచి ఎంవిపీ గాదిరాజు ప్యాలెస్ లో కంటేక్ ఎక్స్పో

## - హాజరుకానున్న మంత్రులు బూడి, గుడివాడ, ఎంపీ ఎం వి వి
## - బీ ఏ ఐ అఖిల భారత సభ్యుడు రామకోటయ్య




సిరిపురం(విజయభాను న్యూస్): బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం సెంటర్ ఆధ్వర్యంలో కాంటెక్ ఎక్స్పో జరుగుతుందని సంస్థ జాతీయ మాజీ వైస్ చైర్మన్ సి హెచ్. రామకోటయ్య వెల్లడించారు. సిరిపురంలో గల సంస్థ కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. విశాఖలో బిల్డర్స్ టర్నోవర్ రూ.7 వేల కోట్లు మేరకు వుందని తెలిపారు. బాయ్ విశాఖ సెంటర్ 1978లో స్థాపించబడింది అని గుర్తు చేశారు.నిర్మాణ పరిశ్రమ, భారత ప్రభుత్వంచే గుర్తింపు పొందింది అన్నారు. బాయ్ కి దేశం అంతటా 180 కేంద్రాలలో 30,000 కంటే ఎక్కువ మంది సభ్యులను కలిగి ఉంది అని తెలిపారు. బాయ్ కాంటెక్ ఎక్స్పో 2023 ఈనెల 16, 17 , 18 తేదీల్లో ఎం వి పీ కాలనీ గాదిరాజు ప్యాలెస్‌లో నిర్వహిస్తున్నామని అన్నారు.విశాఖపట్నంలో ఉన్న క్లయింట్‌లతో ఇతరులతో విజయవంత మైన వ్యాపార సంబంధాలను బలోపేతం చేయడానికి అవకాశం కల్పించడం కోసం ఈ ఎక్స్‌పో అద్భుతమైన ప్రదర్శనను అందిస్తుంది అని పేర్కొన్నారు. వ్యాపారాన్ని ప్రోత్సహించే నిర్మాణ పరిశ్రమకు చెందిన ప్రముఖులతో సంభాషించడానికి, నిర్మాణ యంత్రాలు, పరికరాల వృద్ధి, అభివృద్ధికి, కొన్ని అద్భుతమైన ఉత్పత్తులు , సేవా ప్రదాతలను ఒకే చోట కలుసుకునే అవకాశం అన్నారు. ఈ వైజాగ్ ఎక్స్‌పో 2023కి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు 18 న, పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈనెల 16 న పాల్గొంటారు అని తెలిపారు. అలాగే, పార్లమెంటు సభ్యుడు ఎం.వి.వి.సత్యనారాయణ,తూర్పు శాసనసభ సభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు 16న ఉదయం 10.30 గంటలకు ఎక్స్‌పో 2023 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ఇక 18వ తేదీ ఉదయం 11.30 గంటలకు జరిగే వైభవోత్సవ కార్యక్రమం కోసం ఎక్స్‌పో 2023 కోసం, టాటా ఐరన్ – స్టీల్స్, ఆస్ట్రల్ లిమిటెడ్., వైబ్రాంట్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్, మహామయా ఇండస్ట్రీస్, బీకే స్టీల్స్, ఏసీఈ కాంక్రీట్ మిక్సర్లు ప్రైవేట్, లిమిటెడ్, అల్ట్రాటెక్, ప్రెసిషన్ ప్లాస్టిక్ ఇండస్ట్రీ, జీ ఎం ఎం సీ వో, సెయింట్ గోబాయిన్ గ్లాస్ ఆఫ్ ఇండియా గ్రానిటో బెంజ్, ఆడి, సరఫరాదారులు పాల్గొని ఈవెంట్‌ను విజయవంతం చేస్తున్నారని అన్నారు.ఈ ఎక్స్పో లో నిర్మాణ కాంట్రాక్టర్లు, బిల్డర్లు, ఆర్కిటెక్ట్‌లు, పోర్టు, వైజాగ్ స్టీల్ ప్లాంట్ వంటి కేంద్ర సంస్థలు, విద్యా సంస్థలు, ఇంజినీర్లు, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు వస్తారని తెలిపారు. మీడియా సమావేశంలో బీ ఏ ఐ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ కే.కుమార్ రాజా, వైస్ చైర్మన్, ఎ.కాశివిశ్వేశ్వరరావు, మాజీ చైర్మన్ రవి రాజు, గౌరవ కార్యదర్శి ఎం ఎన్.మూర్తి, కోశాధికారి జీ వీ సుబ్బారావు, పాల్గొన్నారు.

# తెలంగాణలో గుణాత్మక మార్పు..

## మంచినీటి గోస తీర్చింది కేసీఆరే : మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట : తొమ్మిదేండ్ల కిందటి తెలంగాణకు ఇవాళ్టి తెలంగాణకు గుణాత్మకమైన మార్పు ఉన్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఎంతో మంది సీఎంలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల మంచినీటి గోస తీర్చలేదని, కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చి సీఎం కేసీఆర్ వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తాగునీరు అందించినట్లు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, దుబ్బాక నియోజకవర్గ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హరీశ్ రావు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి తొమ్మిదేండ్లు పూర్తయి పదో సంవత్సరంలో అడుగు పెట్టిన వేళ.. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరిపితే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జీర్ణం అయితలేదని, ఫెయిల్యూర్ అంటూ నోటికొచ్చినట్లుగా పిచ్చిగా మాట్లాడుతున్నారని ప్రతిపక్ష పార్టీలపై మంత్రి హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. ఇప్పటి దాకా రూ. 6 వేల కోట్లు వరి ధాన్యం డబ్బులు రైతులకు అందించాం అని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదు. ప్రతి పక్షాలు చెప్పే మాటలు నమ్మొద్దు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేవని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. దేశంలోని 13 రాష్ట్రాలలో మహిళా బీడీ కార్మికులు ఉన్నారని, కానీ వారికి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్క రూపాయి ఇవ్వట్లేదని, కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో బీడీలు చేసే మహిళా కార్మికులకు రూ.2 వేల చొప్పున పెన్షన్ ఇస్తున్నారని చెప్పారు.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిద్దిపేట జిల్లాలో 1.18 లక్షల మందికి పింఛన్లు ఉంటే, ఇవాళ 2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

# అమిత్ షా వీటికి సమాధానం చెప్పండి

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా జగన్మోహన్ రెడ్డి దేనికి సిగ్గుపడాలి సార్!

## రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ



పరవాడ (విజయభాను న్యూస్) : కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సారు.. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు సిగ్గు పడాలి సార్ అని రాష్ట్ర బ్రాహ్మణి కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ ఎద్దేవా చేశారు.. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జగన్మోహన్ రెడ్డి పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పూర్ణ ఘాటుగా స్పందించారు...రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న ప్రత్యేక హెూదా ఇవ్వనందుకు సిగ్గుపడాలా! పార్లమెంట్ సాక్షిగా అప్పటి ప్రతిపక్షంలో ఇప్పటి మీ అధికార బిజెపి పార్టీ ఐదు సంవత్సరాలు కాదు 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా ఉండాలి అని ఆ విధంగా ఆంధ్ర రాష్ట్రా ప్రజలని మోసం చేసినందుకు సిగ్గుపడాలా! విశాఖకు రైల్వే జోన్ ఇస్తానని ఇవ్వనందుకు సిగ్గుపడాలా! రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర తెలంగాణ మధ్య ఉన్న ఉమ్మడి ఆస్తులు రావలసిన బకాయిలు ఆంధ్రకు విభజన హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకుండా ఉన్నందుకు సిగ్గుపడాలా! విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మేస్తున్నందుకు సిగ్గుపడాలా! విభజన హామీ ప్రకారం వెనుకబడిన జిల్లాలకు ఇస్తానన్న ఆర్థిక ప్యాకేజ్ మోడీ ప్రభుత్వం, మీ ప్రభుత్వం ఇవ్వనందుకు సిగ్గుపడాలా! జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తున్నందుకు సిగ్గు పడాలా! సంక్షేమ పథకాలన్నీ రాష్ట్ర ప్రజలకు ఎక్కడ అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజలకు ఇస్తున్నందుకు సిగ్గుపడాలా! విద్యని, వైద్యాన్ని ఉచితంగా ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసి ప్రజలకు చేరువ చేస్తున్నందుకు సిగ్గుపడాలా! ఎన్నికల సమయంలో రైతులకు భరోసా నిమిత్తం సంవత్సరానికి 12,500 అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 13500 ఇస్తున్నందుకు సిగ్గుపడాలా! (అందులో కేంద్ర ప్రభుత్వం కేవలం 6000 మాత్రమే ఇస్తున్నది నిజం కాదా)2014 2019 వరకు మీ భాగస్వాములో ఉన్న ప్రభుత్వంలో ఇసుక డబ్బు, మద్యం డబ్బు అప్పటి మీ భాగస్వామి పార్టీ నాయకులు చేతుల్లోకి వెళుతుండగా ఇప్పుడు ఇసుక, మద్యం ఆదాయాన్ని నేరుగా ప్రభుత్వాదాయంగా చేసి తిరిగి మరలా ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నందుకు సిగ్గుపడాలా!దేనికి సిగ్గుపడాలి అమిత్ షా గారు, సిగ్గుపడాల్సిందే కేంద్ర ప్రభుత్వం ఈ బిజెపి పార్టీ.ఈ రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన మీద జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి,సంక్షేమం మీద ఇచ్చిన మాట నిలబెడతాడు అనే నమ్మకంతో ఉండి "నమ్మకం అంటే జగన్- భవిష్యత్తు జగన్ తోనే అని 24 లో మళ్లీ తిరిగి అధికారం ఇవ్వడానికి సిద్ధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఉన్నారు

అమిత్ షా. అందుకే "నమ్మకం అంటే జగన్- భవిష్యత్తు జగన్ తోనే" అని రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పూర్ణ అన్నారు..

# పాలక పార్టీలన్నీ దోపిడీ చేసేవే

## ఈనెల 18న నూతన పార్టీ ఏర్పాటు




కాకినాడ (విజయభాను న్యూస్) : ఇప్పటి వరకు వివిధ రాజకీయ పార్టీల పల్లకి మోసిన బడుగు బలహీన వర్గాల ప్రజల రాజ్యాధికారాన్ని దూరం చేసే అవకాశ వాద ఓటు బ్యాంకు రాజకీయ పార్టీలకు దీటుగా వెనుకబడిన వర్గాల కోసం త్వరలో రాజకీయ పార్టీ అవతరించనున్నట్లు అఖిలభారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షుడు, బిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ బోడె రామ చంద్ర యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా అఖిల భారతీయ యాదవ మహాసభ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుండల సాయికుమార్ సారధ్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా చూశారని తెలిపారు. పథకం ప్రకారం బీసీలను రాజ్యాధికారానికి దూరం చేస్తూ వచ్చాయని తెలిపారు. రాజ్యాధికారం దిశగా ప్రయత్నాలు చేసిన బీసీ వర్గాలను నమ్మించి నట్టేట ముంచారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకాలు అక్రమాలు ప్రశ్నించిన వారిపై పోలీస్ కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని ఈ నేపథ్యంలో ప్రజల మనసుల్లో ప్రత్యేకమైన రాజకీయ పార్టీ ఆవశ్యకత అనివార్యంగా మారిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావం కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ రాజకీయ పార్టీ ఏర్పాటుకు సంబంధించిన వివరిస్తామని బోడే తెలిపారు. అఖిల భారతీయ యాదవ మహాసభ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కొండల సాయికుమార్ మాట్లాడుతూ బోడే రామచంద్ర యాదవ్ సారధ్యంలో ఏర్పడబోయే రాజకీయ పార్టీకు బీసీల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలిపారు. ఈ పార్టీ ఆవిర్భావంతో బడుగు బలహీన వెనుకబడిన సామాజిక వర్గాల జీవితంలో సరికొత్త వెలుగులు ప్రకాశిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం యావత్తు బోడె రామచంద్ర యాదవ్ సారధ్యంలో ఏర్పడబోయే రాజకీయ పార్టీకి బీసీ సామాజిక వర్గానికి చెందిన అన్ని రాజకీయ పార్టీలు నాయకుల సంఘీభావం తెలపడం జరిగిందని రామచంద్ర యాదవ్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలు సన్నద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సామాజికవేత్త చొల్లంగి వేణుగోపాల్, సుందరపల్లి గోపాలకృష్ణ, విశ్వనాథపల్లి రాజు, పరికి మణిబాల, పిట్టా వరప్రసాద్, లీలా కృష్ణ, ఉమావల్లీ, బొడ్డు శ్రీను, మట్ట సురేష్, పంచకట్ల రామకృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే అనుచరుల నుండి రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతి



కాకినాడ (విజయభాను న్యూస్) : ప్రత్తిపాడు ఎమ్మెల్యే అనుచరుల నుండి రక్షణ కల్పించాలని కోరుతూ కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్కు ప్రత్తిపాడు నియోజకవర్గంనకు చెందిన నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం కాకినాడలో ఉన్న జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ని కలిసి రౌతులపూడి మండల ఎంపీపీ గంటిమళ్ళ రాజ్యలక్ష్మి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో జరిగిన సంగతులను వివరించారు. తమ నియోజకవర్గంలోని రౌతులపూడి మండలంలో తనకు ప్రోటోకాల్ ఎమ్మెల్యే ఇవ్వనివ్వట్లేదని ఎస్టి మహిళగా తనపై వివక్ష చూపుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ఆదేశాలతో అతని అనుచరులు జిగిరెడ్డి శ్రీను, జిగిరెడ్డి రమణమ్మ భర్త శ్రీను, అల్లు సాయి, పసగడుగుల నానాజీ, అల్లు సత్తిబాబు తదితరులు తమ ఇంటిపైకి వచ్చి దాడి చేశారని చెప్పారు.

తమకు తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఎమ్మెల్యే అనుచరుల నుండి రక్షణ కల్పించాలని కోరారు.

రాజ్యలక్ష్మికి మద్దతుగా ప్రతిపాడు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, వైసీపీ కన్వీనర్ బెహర దొరబాబు తదితర వైసీపీ నాయకులు హాజరయ్యారు.

# అంజినేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే అన్నంరెడ్డి లక్ష విరాళం

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అన్నంరెడ్డి, ఎంపీపీ పైల



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడు పాలెం మరియు ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో సమ్మంగపాలెం జాలారి పేట కోరంగిపాలెం మంగప్పయ్యాగారి ఊరు,హనుమాన్ నగర్ పంచ గ్రామాలు ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ పతిష్టా మహెూత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్,మరియు పరవాడ ఎంపీపీ పయిల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు,ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కొరకు పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ తన సొంత నిధులు ఒక 1లక్ష రూపాయలు చెక్కును విరాళంగా ఆలయ కమిటీ పెద్దలు నాయుడుపాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య కి అందజేశారు.

ఈ య్యెక్క విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పరవాడ మండలంలో వైస్ ఎంపీపీ లు,సర్పంచ్ లు,ఎంపిటీసి లు,ముఖ్య నాయుకులు తదితరులు పాల్గొన్నారు...

# పోయిన సెల్ ఫోన్లు అప్పగింత

## ప్రతీ మంగళవారం డయల్ యువర్ ఎస్పీ




కాకినాడ, (విజయభాను న్యూస్) : వివిధ కారణాలతో పోగొట్టుకున్న, దొంగిలించబడిన సెల్ఫోన్లకు సంబంధించి ఫిర్యాదులు తీసుకుని వాటిలో కొన్నింటిని మొబైల్ ట్రాక్ ద్వారా రికవరీ చేసి సెల్ఫోన్ యజమానులకు అప్పగించామని, అలాగే ప్రతీ మంగళవారం తమ సమస్యలను చెప్పుకునేందుకు ఉదయం 11 నుండి 12గంటల వరకు డయల్ యువరు ఎస్పీ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. మంగళ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసులు చేపట్టిన మొబైల్ ట్రాక్ ద్వారా పోగొట్టుకున్న సెల్ఫోన్లను సేకరించి వాటిని తిరిగి ఆ ఫోన్ యజ మానులకు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అలాగే తమ సమస్యలను 0884- 2371744 కి ఫోన్ చేసి చెప్పే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ మొబైల్ టాక్ సిస్టమును గత ఫిబ్రవరిలో ప్రారంభించామని ఇందులో మొదటి విడతగా 249 ప్రస్తుతం 231కి కలిపి మొత్తం 570 సెల్ ఫోన్లను రికవరీ చేసి వాటిని యజమానులకు అందించామని చెప్పారు. కాకినాడ జిల్లా ఐటీ కోర్ బృందం సహకారంతో పోగొట్టుకున్న సుమారు 40 లక్షల విలువ గల సెల్ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం డయల్ యువర్ ఎస్పి అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశం జిల్లా అదనపు ఎస్పి పి శ్రీనివాస్, కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ సిహెచ్ రామకోటేశ్వర్రావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ పి ఈశ్వరుడు, ఐటీ కోర్ ఎస్సై డి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో దోపిడీ రాజ్యం కొనసాగుతుంది : మాజీ మంత్రి కోండ్రు




రాజాం (విజయభాను న్యూస్) : పాలకొల్లు నియోజకవర్గం చించినాడ గ్రామంలో చించినాడ లంక భూముల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దళితులు, బలహీన వర్గాలకు అఖిలపక్షం, ప్రజా సంఘాల సంఘీభావ సభ కార్యక్రమంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ పాల్గొని సంఘీభావం తెలిపారు,ఈ కార్యక్రమంలో కోండ్రు మాట్లాడుతూ లంక భూముల్లో అక్రమ ఇసుక తవ్వకాలు ఆపాలని, దళితులు, బి.సి.లు, పేదల లంకభూములకు రక్షణ కల్పించాలని,అక్రమ త్రవ్వకాలకు పాల్పడుతున్న అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,పాలకొల్లు నియోజకవర్గం చించినాడ గ్రామానికి చెందిన గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న దళిత పేరలంక భూములను అధికారపార్టీ నాయకులు దోపిడీ ను అడ్డుకుని దళిత బిడ్డలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు,వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో విధ్వంస ఖాండకు తెరలేపారని మండిపడ్డారు,ఈ వైసీపీ ప్రభుత్వం లో ఉద్యోగులు బానిసలుగా మారారన్నారు, కేవలం నలుగురు రెడ్లతో రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు, దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే రాష్ట్రప్రభుత్వం కళ్ళు మూసుకుందని ఎద్దేవా చేశారు. ఎస్సీ,ఎస్టీల సాధికారత అంటే వారికి ఉపాధి అవకాశాలు మరియు వారి నివాస ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడం, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టడం లేదని కోండ్రు ఆరోపించారు,జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దు చేశారని,అందులో 27 పథకాలు దళితులకు చెందినవేనన్నారు,వైసీపీ ప్రభు త్వం రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తున్నారాన్నారు, ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కనుమరుగైందన్నారు,నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు, చట్టపరమైన హక్కులు దళితులకు అందకుండా చేసిన దిక్కుమాలిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు,అందరికీ ముద్దులు పెట్టి, ఒక్క చాన్స్ అని అడిగి,ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని, ఎస్సీల ఇళ్లలో ఇద్దరు పిల్లలుంటే ఒక్కరికే అమ్మ ఒడి ఇస్తున్నారు,తెలుగుదేశం పార్టీ పేదల ఇళ్లలో, ఎస్సీల ఇళ్లలో ఎంత మంది పిల్లలు ఉన్నా ఉన్నత స్థాయి విద్యను అందించిందన్నారు, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నందమూరి తారకరామారావు అంబేద్కర్ కు నిజమైన వారసుడని కోండ్రు అన్నారు,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులేమయ్యాయని కోండ్రు ప్రశ్నించారు,గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితులు హాయిగా ఉన్నారని,వారిపై ఎలాంటి దాడులు జరగలేదని గుర్తు చేశారు,వైసీపీ ప్రభుత్వంలో మాత్రం దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు,అట్రాసిటీ కేసులు దళితులను పీడించే వారిపైన పెట్టాలి కానీ, వైసీపీ మాత్రం ఆ చట్టాన్ని దుర్విని యోగం చేయడమే కాకుండా, దళితులపైనే కేసులు పెడుతోందని కోండ్రు ఆరోపించారు,దేశంలో ఇలాంటి పరిస్థితి మన రాష్ట్రంలో తప్ప ఇంకెక్కడా లేదని ఘాటుగా విమర్శించారు,టీడీపీ దళితులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం చూసి ఓర్వలేక పోతుందన్నారు,టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు ఉపయోగపడే చాలా పథకాలు తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని దూరం చేసిందన్నారు,డా.బీ.ఆర్.అంబేద్కర్ పేరు మీద విదేశీ విద్యా దీవెన ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకోడానికి ప్రోత్సహిస్తే, ప్రస్తుత సీఎం జగన్ మోహన్ రెడ్డి దాని పేరు మార్చడమే కాకుండా, విద్యార్థులకు లోన్లు ఇవ్వడం కూడా మానేశారని అన్నారు,దీనివల్ల విదేశాలకు వెళ్లిన విద్యార్థులు అప్పుల పాలవుతున్నారని,అసలు దళితులకు జగన్ ఏం చేశారని విదేశీ విద్యాదీవెనకు ఆయన పేరు పెట్టుకున్నారని కోండ్రు ప్రశ్నించారు, ఇక బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయంబర్స్మెంటు తీసేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు,ఈ సంఘీభావం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పన్నుపోటుతో వెన్ను విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం



ఆనందపురం : విజయభాను న్యూస్ : పన్నుపోటుతో రాష్ట్రంలోని ప్రజల వెన్ను విరిగేలా వై సి పీ పరిపాలన కొనసాగుతోందని త్వరలోనే దీనికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని ఆనందపురం మండలం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానే శ్వర్ అన్నారు. రాష్ట్రంలో పన్నుల బాదులతో ప్రజలు సతమతమవుతున్నారని ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు వై సి పి హయాంలో ఎనిమిది సార్లు పెంచి విద్యుత్ వినియోగదారులకు చార్జీల మాత మోహిస్తున్నారని అన్నారు పథకాల పేరుతో లక్షల మందికి లబ్ధి కల్పిస్తున్న అని చెప్పి కోట్ల మందికి వద్ద పన్ను రూపంలో డబ్బు గుంజుకుంటున్నారని తెలిపారు.

# కపాలభాతితో కాంతివంతమైన ఆరోగ్యం

**కపాలభాతి ప్రాణాయామం ఆడవారికి అనేక సమస్యల నుండి బయట పడటానికి చాలా సహాయపడుతుంది. ఒక నిర్దిష్ట సమయంలో అనేక భంగిమలను సాధన చేయవచ్చు. కపాలభాతి అనే పదం సంస్కృతం నుండి వచ్చింది. కపాల అంటే మస్తిష్కం అని,భాతి అంటే కాంతి లేదా మెరుపు అని అర్థం. ఈ భంగిమను అనుసరించటం ద్వారా చర్మంలో మెరుపు మరియు తాజాదనాన్ని గమనించవచ్చు.ఈ మార్పు అనేది ఒక్క రాత్రిలో రాదు. దీనిని సాధించటానికి చాలా కష్టపడాలి. యోగా వ్యాయామాలు శ్వాస నియంత్రణ మరియు సంతులనం నిర్వహణలో సహాయపడి శరీర అభివృద్ధిలో ముఖ్యమె%న పాత్రను పోషిస్తాయి. ప్రాణాయామం శ్వాసతో సంబంధం కలిగి ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు, ఆత్మలను అందిస్తుంది. ఈ శక్తివంతమైన భంగిమ ప్రాథమికంగా చైతన్యాన్ని నింపటంలో సహాయపడి, వ్యవస్థకు ఒక టానిక్ వలే పనిచేస్తుంది. అందువల్ల ఈ ప్రాణాయామం వల్ల కపాలం శ్వాసలో మెరుస్తూ మంచి శ్వాస తీసుకుంటుంది. నిర్దిష్ట సమయంలో కపాలభాతి వ్యాయామాన్ని సాధన చేయటం ద్వారా కాపాలానికి మంచి శ్వాసను అందించవచ్చు.**



కపాలభాతి టెక్నిక్ నిర్వహించటానికి దశలు:

1. ఈ భంగిమను ప్రారంభించటానికి మీరు ఒక సౌకర్యవంతమైన స్థానంలో కూర్చోవాలి. అలాగే వెన్నెముకను నిటారుగా ఉంచి,ఉదరాన్ని సాధ్యమైనంత వరకు సౌకర్యవంతంగా ఉంచాలి.
2. మోకాళ్ళపై చేతులను ఉంచాలి. మోకాళ్ళ మీద అరచేతులను ఉంచాలి.
3. పొట్ట కింద బాగంలో దృష్టి పెట్టాలి. మంచి పరిపూర్ణత సాధించడానికి అరచేతులను మోకాళ్ళ మీద నుంచి పొట్ట కింద బాగంలో పెట్టి, ధ్యానం చేయాలి.
4. ఇప్పుడు ముక్కు రెండు రంధ్రాల ద్వారా లోతె%న శ్వాసను తీసుకోవాలి.
5. ఇప్పుడు అరచేతులతో పొట్టను శాంతంగా నొక్కి శ్వాసను నియంత్రించాలి.
6. గాలిని పీల్చటం ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. అందువల్ల గాలిని వదిలే క్రమం మీద దృష్టిని కేంద్రీకరించాలి.
7. మొదట 60 నుంచి 70 శ్వాసలతో ప్రారంభించాలి. ఆ తర్వాత 95 నుంచి 105 వరకు నిదానంగా పెంచుకుతూ వెళ్ళాలి. ఊపిరి అడ నట్టు అన్పిస్తే, ఆపి సాధారణ శ్వాస తీసుకోని మరల ప్రారంభించ వచ్చు.
8. ఈ ఆసనం వేసేటప్పుడు నోరు,ముక్కు రెండు అవయవాలు పనిచే స్తాయి. ముక్కు గాలి పీల్చుకోవటానికి మరియు నోరు గాలిని వదల టానికి సహాయపడుతుంది. ప్రతి రోజు 15 నుంచి 20 నిమిషాల పాటు చేస్తే మంచి పలితం కనపడుతుంది.

ఈ ఆసనం వలన కలిగే ఇతర ప్రయోజనాలు: సైనస్ ,ఊపిరితిత్తులు మరియు శ్వాస వ్యవస్థను శుభ్రం చేయడానికి సహాయపడుతుంది. అలెర్జీలకు వ్యతిరేకంగా పోరాడటానికి అవసరమె%న శక్తిని ఇస్తుంది. ఉదర కండరాలు మరియు డయాఫ్రాగమ్ కు శక్తినిస్తుంది.


ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును క్రమపరుస్తుంది. జాగ్రత్తలు గుండె సమస్యలు,ఉబ్బసం, అధిక రక్తపోటు, హెర్నియా ఉన్నవారు మరియు గర్భిణీ స్త్రీలు ఈ ఆసనానికి దూరంగా ఉండటం మంచిది. ఈ భం గిమ ఆరోగ్యకరమైన జన నేంద్రియ వ్యవస్థకు అద్భు తంగా పనిచేస్తుంది. పున రుత్పత్తి కోసం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ భంగిమలను పుస్తకాల్లో చదివి లేదా ఫోటోలను చూసి చేయకూడదు. గురువు దగ్గర నేర్చుకొని మాత్రమే చేయాలి.

# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రొటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రోటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి. దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది. అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు.

# పిల్లలపై న్యుమోనియా నీడలు



పిల్లలపై న్యుమోనియా నీడలు కమ్ముకుంటున్నాయి. కరోనాకు చలి ప్రభావం తోడవ్వడంతో ఈ వ్యాధి చిన్నారులను గడగడలాడిస్తున్నది. ముఖ్యంగా ఈసారి చలితీవ్రత అధికంగా ఉండటంతో పిల్లల్లో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు పెరుగుతున్నట్లు నిలోఫర్ చిన్నపిల్లల విభాగాధిపతి ప్రొఫెసర్ ఉషారాణి తెలిపారు. చలి పులి పంజా విసురుతున్నది. చిన్న పిల్లలను న్యుమోనియా వెంటాడుతున్నది. కరోనాకు చలి ప్రభావం తోడవ్వడంతో న్యుమోనియా కోరలు సాచుతున్నది. ఇప్పటికే నగరంలో 30శాతం మంది చిన్నారులను ఈ వ్యాధి వెంటాడుతున్నది. ప్రతిరోజు నిలోఫర్ దవాఖానకు దాదాపు 80మంది చిన్నారులు న్యుమోనియాతో బాధపడుతూ చికిత్స నిమిత్తం వస్తున్నారు. కేవలం నిలోఫర్ లోనే ఇలా ఉంటే నగర వ్యాప్తంగా ఉన్న దవాఖానల్లో కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. అయితే తల్లిదండ్రులు వ్యాధి తీవ్రత ముదరక ముందే వైద్యులను సంప్రదించాలని, నిర్లక్ష్యం చేస్తే పిల్లల ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. తల్లిపాలతో న్యుమోనియాను అడ్డుకోవచ్చని సూచిస్తునా

పిల్లలకు సంబంధించిన వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైనది న్యుమోనియానే అని, దీనివల్లనే 5 ఏండ్లలోపు పిల్లల్లో మరణాల రేటు అధికంగా ఉంటుందన్నారు. ఈ వ్యాధి వల్ల ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 2.5 మిలియన్ల మంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని డబ్ల్యూహెచ్‌ఓ గణాంకాల ద్వారా తెలుస్తున్నది. గ్రేటర్‌లో 30శాతం మంది పిల్లలు ఈ న్యుమోనియా వ్యాధితో బాధపడుతున్నట్లు ఐఏపీ(ఇండియన్ అకాడమి ఆఫ్ పీడియాట్రిక్)వర్గాలు చెబుతున్నాయి. నగరంలోని నిలోఫర్ దవాఖానకు ప్రతిరోజు ఓపీ కోసం సుమారు 500మంది రోగులు వస్తే వారిలో 50నుంచి 80కేసులు న్యుమోనియాకు సంబంధించి ఉంటున్నట్లు నిలోఫర్ ఓపీడీ ఇన్‌చార్జి, ఆర్‌ఎంఓ డాక్టర్ రమేశ్ దాంపురి తెలిపారు. వీరిలో రోజుకు సుమారు 10నుంచి 12మందిని ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని చికిత్స అందిస్తుండగా, మిగిలిన వారికి ఓపీలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు.

ఇది కేవలం నిలోఫర్ దవాఖానకు సంబంధించిన లెక్కలు మాత్రమేనని తెలిపారు. ఇక చిన్నపిల్లలకు సంబంధించిన క్లీనిక్‌లు, దవాఖానల్లో ఈ కేసులు అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. అమెరికా వంటి దేశాల్లో ఇన్‌ఫ్లుయంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌సీవీ)వంటి వైరస్‌లతో న్యుమోనియా సంక్రమిస్తే మన దేశంలో ట్యూబర్‌కిలోసిస్ అనే బ్యాక్టీరియా ద్వారా ఎక్కువ సంక్రమిస్తుందని వైద్యులు తెలిపారు. పిల్లల్లో న్యుమోనియా వ్యాధిని సకాలంలో గుర్తించకపోవడంతో వ్యాధి తీవ్రత పెరిగి ప్రమాదస్థాయికి చేరుకుంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాధిపై ప్రజల్లో అవగాహణ లేకపోవడంతో రోగుల సంఖ్య, మరణాల సంఖ్య అధికంగా ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని 2009 నుంచి ప్రతి ఏటా నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినంగా పరిగణిస్తున్నారు.

**ఎలా సోకుతుంది?**

బ్యాక్టీరియా, ఫంగస్, వైరస్‌లతో పాటు ఇన్‌ఫ్లూయెంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ (ఆర్‌సీవీ)ల వల్ల న్యుమోనియా వ్యాధి సోకుతుంది. స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియాతో కూడా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. న్యుమోనియాలో రెండు రకాలు ఉన్నాయి.

1. బ్యాక్టీరియాతో వచ్చే న్యుమోనియా 2. వైరల్ ఇన్ఫెక్షన్స్. అంటే సమాజంలో కలిగే మార్పుల వల్ల వచ్చే న్యుమోనియా. దీన్ని కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియా అంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, ఇన్ఫెక్షన్‌ల వల్ల వస్తుంది. దవాఖానల్లోని ఇన్ఫెక్షన్‌ల వల్ల వచ్చే న్యుమోనియాను హెల్త్‌కేర్ అసోసియేటెడ్ న్యుమోనియా అంటారు. ఇది దవాఖానల్లో చేరినప్పుడు అక్కడి ఇన్ఫెక్షన్‌లు లేదా ఇన్‌ఫ్లుయంజాతో బాధపడే వారి నుంచి సోకుతుంది. ముఖ్యంగా 5సంవత్సరాల లోపు పిల్లలకు, హెచ్‌ఐవీతో బాధపడే పిల్లలకు ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు.

**వ్యాధి లక్షణాలు** నిమిషానికి 30సార్లకంటే ఎక్కువసార్లు శ్వాస తీసుకోవడం

పొత్తికడుపు, ఛాతిలో నొప్పి
నోటి చుట్టూ చర్మం
నీలిరంగుకు మారడం
పక్కలు ఎగేయడం%అ% ఆయాసం
తీవ్రమైన జ్వరం
ఊపిరి పీల్చుకోవడంలో అస్వస్థత
దగ్గు

న్యుమోనియాను అడ్డుకునే వ్యాక్సిన్‌లు ఇవే
బీసీజీ
పెంటావ్యాక్
హిబ్
న్యుమోకోకల్
మిజిల్స్
ఫ్లూ షాట్

65 ఏండ్లు దాటిన వారికి ప్రమాదమే..

ప్రపంచంలో శిశువులు, వృద్ధుల మరణాలకు పెద్ద ఎత్తున కారణమవుతున్న అతి పెద్ద సంక్రమిత వ్యాధుల్లో న్యుమోనియా ఒకటి. ఊపిరితిత్తుల్లో నీరు చేరి బాధితులకు ఊపిరందని పరిస్థితి తలెత్తుతుంది. 65ఏండ్ల వయస్సు దాటిన వారికి రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల ముప్పు అధికంగా ఉంటుంది. పొగాకు, మద్యం సేవించే వారు చలి కాలంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తి స్థాయి చికిత్స అందుబాటులో ఉంది. - డాక్టర్ రఘుకాంత్, పల్మనాజిస్టు, మెడికవర్ ఆస్పత్రి.

తల్లిపాలతో న్యుమోనియాను అడ్డుకోవచ్చు

సాధారణంగా తల్లిపాలతో బిడ్డలో రోగ నిరోధక శక్తి స్వతహాగా పెరుగుతుంది. తల్లిపాలు తాగిన పిల్లల్లో న్యుమోనియాను ఆరుసార్లు అడ్డుకునే శక్తి శిశువులో ఉంటుంది.

ప్రభుత్వం టీకాలను పిల్లలకు పూర్తి ఉచితంగానే ఇస్తుంది. వ్యాక్సినేషన్ 80శాతం దాటితే న్యుమోనియా బారినుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. చల్లగాలి, పొగ, పెద్దవారిలో ఉన్న ఇన్ఫెక్షన్స్ ద్వారా పిల్లలకు న్యుమోనియా సోకుతుంది. 5 ఏండ్లలోపు వయస్సుగల పిల్లల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. గతంలో ప్రధానిని కలిసినప్పుడు న్యుమోకోకల్‌ను ప్రభుత్వ టీకా షెడ్యూల్‌లో చేర్చాలని కోరాను. చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రారంభదశలోనే హాస్పిటల్‌కు తీసుకువస్తే 99శాతం నయం చేయవచ్చు. ఆలస్యమైతే ప్రమాదం.

# దైవారాధనలో రాగి పాత్ర

ఈ రోజుల్లో కూడా పూజాది కార్యక్రమాలకి వెండి, బంగారు పాత్రలు ఉపయోగించే వారు లేకపోలేదు. అయితే ఒకప్పటికంటే ఇప్పుడు అలాంటివారి సంఖ్య తగ్గిందనే చెప్పాలి. ఇక మధ్యతరగతి వారు కూడా ఇత్తడి - రాగి పాత్రలను వాడటం చాలావరకు తగ్గించారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఎవరి ఇంట్లో చూసినా స్టీలు పాత్రలే దర్శనమిస్తున్నాయి. పూజకి ఉపయోగించే అన్ని రకాల పాత్రలు నేడు స్టీలులోనే కనిపిస్తున్నాయి. నగిషీ కారణంగా స్టీలు ... ఇనుము అనే భావన కలగనీయదు. ఈ కారణంగానే దీని వాడకం అంతకంతకూ పెరుగుతూపోతోంది.అయితే ఇటు ఆరోగ్యపరంగాను ... అటు ఆధ్యాత్మిక పరంగాను స్టీలు పాత్రలను వాడకూడదని శాస్త్రం చెబుతోంది.

**పూజలకు స్టీల్ పనికిరాదు:**

స్తోమత వుంటే వెండి - బంగారం, లేదంటే ఇత్తడి - రాగి పాత్రలను వాడటమే అన్ని విధాలా మంచిదని చెబుతోంది. స్టీలు ( ఇనుము) శని సంబంధమైన లోహం కనుక, దానికి బదులుగా ఇతరలోహాలతో చేసిన పాత్రలను మాత్రమే పూజకు వాడాలనీ, అప్పుడే ఎలాంటి దోషాలు లేని పరిపూర్ణమైన ఫలితాలను పొందవచ్చని స్పష్టం చేస్తోంది.

**రాగితో ఆరోగ్యం బోలెడు:**

గతంలో రాగి చెంబు, రాగి బిందె, రాగి గ్లాసు, రాగి ప్లేటు ఇలా ఎక్కువగా రాగి వస్తువులనే వాడే వారు. కాని నేడు ఫ్యాషన్ ఎక్కువయ్యి ప్లాస్టిక్ వచ్చిపడింది. దాంతో రాగి పాత్రల వాడకం బాగా తగ్గిపోయింది. నీళ్ళు తాగాలంటే ప్లాస్టిక్ బాటిల్స్, లంచ్ బాక్సులు కూడా ప్లాస్టికే. నేటి ఇళ్ళు మొత్తం ప్లాస్టిక్ సామానుల మయమైపోయాయి. అయితే రాగి పాత్రలు వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

రాగిలో యాంటి బ్యాక్టిరియల్ నేచర్ ఉంటుంది. రాగితో చేసిన పాత్రలలో సూక్ష్మ క్రిములు చేరే అవకాశం ఉండదు. కాబట్టి ఇందులో నిల్వచేసే పదార్థాలు చెడిపోయే అవకాశాలు చాలా తక్కువ. మనకి వచ్చే చాలా రోగాలకి నీటి కాలుష్యం ముఖ్యమైన కారణం. రాగి పాత్రలలో నీళ్ళు ఉంచితే అందులో క్రిములు చేరే అవకాశం చాలా అరుదు. అందుకే పాత రోజుల్లో రాగి బిందెలు వాడేవారు.

చెవులు కుట్టినప్పుడు కూడా చిన్న పిల్లలకి కొన్ని చోట్ల మొదటిసారి రాగి తీగలు చుడతారు. ఎందుకంటే పుండు పడకుండా ఉండటానికి. రాగికి వున్న ఆంటి బ్యాక్టిరియల్ లక్షణం పిల్లలకు ఆ ప్రమాదం రాకుండా చేస్తుంది.

గతంలో నీళ్ళు వేడి చేసుకోవడానికి రాగితో చేసిన బాయిలర్లు వాడే వాళ్ళు. ఇందులో వేడి చేసిన నీరు వాడడం వల్ల చర్మ సంబంధిత రోగాలు కూడా తగ్గేవని రుజువు చెయ్యబడ్డాయి.

రాగి చెంబులో రాత్రి నీరు వుంచి పగలు నిద్ర లేవగానే తాగితే చాలా చాలా మంచిది. అలా తాగితే కడు పులో వున్న చెడు అంతా మూత్రం ద్వారా బయటకి వచ్చేస్తుందట. ఈ అలవాటు వల్ల గ్యాస్, కిడ్నీ, లివర్ సమస్యలు కూడా తగ్గిపోతాయి. బ్రిటిష్‌కి చెందిన ఒక యూనివర్సిటీ వాళ్ళు కూడా రాగిపాత్రలలో ఉంచిన నీటిపై పరిశోధన జరిపి పైన పేర్కొన్న విషయాలు నిజమని నిరూపించారు.

**పరగడుపున రాగి పాత్రలో నీళ్లు:**

రాత్రి రాగి చెంబులో మంచి నీళ్ళు వుంచి పరగడుపున తాగితే హాయిగా జీవించవచ్చు. రాత్రి నిద్ర పోయేముందు అర లీటర్ నుండి లీటర్ ఉండే రాగి చెంబు నిండా మంచినీళ్ళు పోసి మంచం పక్కనే పెట్టుకోవాలి ఉదయం నిద్ర లేచి లేవగానే రెండు సార్లు పుక్కిలించి ఊసి ఆ రాగి చెంబులోని నీళ్లు తాగాలి . దీనివల్ల 15 నిమిషాల నుండి అర గంటలోపు సుఖ విరోచనం అవుతుంది. గ్యాస్, కడుపుబ్బరము, కడుపులో మంట, మలబద్ధకం, తేపులు, మొదలైన బాధలన్నీ ఈ అలవాటుతో ఎటువంటి ఔషదాలు వాడే పని లేకుండా పూర్తిగా తగ్గిపోతాయి.

# ఓబీసీ మహాసంఘ్ మెగా కన్వెన్షన్: సీఎం జగన్‌కు ఆహ్వానం




తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ఆగస్టు 7వ తేదీన తిరుపతి ఎస్వీ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన ఓబీసీ మహాసంఘ్ 8వ జాతీయ మెగా కన్వెన్షన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ అధ్యక్షుడు జస్టిస్ ఈశ్వరయ్య సహా 15 మంది బీసీ సంఘాల నేతలు సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మంగళవారం కలిశారు. దీనిలో భాగంగా సీఎం జగన్‌ను సన్మానించిన వారు.. మహాసంఘ్ జాతీయ మెగా కన్వెన్షన్‌కు రావాలని ఆహ్వానించారు. 'బీసీలకు ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. దీనికోసమే తిరుపతి ఎస్వీ స్టేడియంలో 25వేల మందితో ఓబీసీ మహాసభ నిర్వహించాలని నిర్ణయం. ఆగస్టు 7న తిరుపతిలో ఒ బీసీ మహాసభ జరుపుతాం. దేశవ్యాప్తంగా జాతీయ జనగణన జరగాలన్నదే మా డిమాండ్. బీసీలకు జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వాలని మా డిమాండ్. మా కోరికలపై మహాసభలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మహసభకు సీఎం వైఎస్ జగన్ రావాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిం చారు' అని పేర్కొన్నారు.

## మంత్రి అమర్నాథ్ అధ్యక్షతన

# 'అల్లూరి' జిల్లా అసైన్మెంట్ కమిటీ సమావేశం

**- 1671 మంది నిరుపేదలకు 2565.81 ఎకరాల భూమి పంపిణీకి ఆమోదం**



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిరుపేదలకు భూముల పంపిణీ సంబంధించిన అసైన్మెంట్ కమిటీసమావేశం మంగళవారం జరిగింది. కమిటీ చైర్మన్, ఆ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో జూంమీటింగ్ ద్వారా మంత్రి అమర్నాథ్ అధికారులు, అనధికారులతో సమావేశమై ఈ అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో పాడేరు, అరకు,రంపచోడవరం ఎమ్మెల్యేలు కే భాగ్యలక్ష్మి, చెట్టి ఫల్గుణుడు, ధనలక్ష్మి ఎమ్మెల్సీలు, కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్, చింతూరు సబ్ కలెక్టర్ సూరజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 550 మంది లబ్ధిదారులకు 777.45 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి సమావేశం ఆమోదం తెలిపింది.అలాగే పాడేరు నియోజకవర్గం సంబంధించి 561 మంది లబ్ధిదారులకు 499.53 ఎకరాల భూ పంపిణీకి రంగం సిద్ధం చేసింది. రంపచోడవరం నియోజకవర్గంలో 560 మంది లబ్ధిదారులకు 1288.83 ఎకరాల భూమినిపంపిణీ చేయాలని సమావేశం నిర్ణయించింది. మొత్తం మీద ఈ జిల్లాలో 1671 మంది లబ్ధిదారులకు 2565.81 ఎకరాల భూమిని పంపిణీ చేయడానికి సమావేశం ఆమోదం తెలిపింది.

ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తమ తమ నియోజకవర్గాలలో అర్హత కలిగిన వారు ఇంకా మిగిలి ఉన్నారని వారికి కూడా తగిన న్యాయం చేయాలని మంత్రి అమర్నాధుని కోరగా అటువంటి వారిని గుర్తించి రెండవ జాబితాలో చేర్చాలనిఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ భూములకు సంబంధించిన పత్రాలు లబ్ధిదారులకు అందజేయన్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు.

# ప్రజాసంక్షేమ సమతుల్యానికే గడప గడపకు మన ప్రభుత్వం

## స్పీకర్ తమ్మినేని సీతారాం.



ఆమదాలవలస/పొందూరు(విజయభాను న్యూస్):

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ఆలోచనలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రజాసంక్షేమ విస్తరణలో సమతుల్యం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం చేపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మంగళవారం పొందూరు మండలం తండ్యం గ్రామ పరిధిలో లో గల శ్రీరామ్నగర్ కాలనీ, మన్నేపేట,లక్ష్మీపురం, బొట్లపేట గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో దృఢసంకల్పంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాదరణ పొందిందన్నారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న నవరత్నాల సంక్షేమ ఫలాలు ఏస్థాయిలో , ఏ వర్గాలకు అందుతున్నాయో, ఏమాత్రం అందుతున్నయో అన్న అంశంపై స్పీకర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం పెంపొందింప జేసుకుంటూ అభివృద్ధి దిశగా పయనిసు న్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం తోపాటు అనేక రకాలైన హామీలను నెరవేరు స్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని కొనియాడారు. పాలనా వికేంద్రీకరణతో రాష్ట్ర దశ, దిశలను మార్చే బృహత్తర యజ్ఞానికి చేస్తున్న ప్రయత్నానికి ముఖ్యమంత్రితో కలసిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బడాన సునీల్,మండల మరియు టౌన్ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్, కుమార్, గాడు నాగరాజు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు,స్థానిక ఎంపీటీసీ వడగ పార్వతి,స్థానిక నాయకులు వడగ మోహనరావు, మీసాల రమణ, గునాన కృష్ణ,రామచంద్ర రావు,శ్యామలరావు, మరియు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం, మంగళంపాలెంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ జగదీష్ ఆధ్వర్యంలో గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆశ్రమాన్ని సందర్శించి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మరియు టీటీడీ చైర్మన్ డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి . ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణ, ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ



గాజువాక (విజయభాను న్యూస్) : నగరంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన 6వ జోన్ పరిధిలోని 65, 74 వార్డుల పరిధిలోని వికాస్ నగర్ బాంబే కాలనీ దయాల్ నగర్ బీసీ రోడ్డు తదితర ప్రాంతాలలో ఆయా కార్పొరేటర్లు బి.నరసింహపాత్రుడు, తిప్పల వంశీరెడ్డి లతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా 65వ వార్డులోని రాజీవ్ స్టేడియం, రాజరాజేశ్వరి ఓపెన్ ఆడిటోరియం, స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తులతోపాటు వికాస్ నగర్ లోని పార్కు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనం పూర్తిగా శిథిలవస్థలో ఉన్నందున దాని ఆధునీకరణ పనులు, బాంబే కాలనీలోని కాలువల మరమ్మతులు, వికాస్ నగర్ లోని గెడ్డ ఆధునీకరణ మొదలైనవి చేపట్టాలని కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికే టెండర్ పనులు పూర్తయ్యాయని తెలుపుతూ పనులు వెంటనే మొదలు పెట్టేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే వార్డులో యు జి డి గోతులను వెంటనే పూడ్చాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం 74వ వార్డులోని సందర్శిస్తూ పారిశుద్ధ నిర్వహణ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్ను వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు వెంటనే పారిశుధ్య పనులు చేపట్టి శు భ్రంగా ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. దయాల్ నగర్ లో పైపులైన్లు నిత్యం మరమ్మత్తులకు గురవుతున్నాయని వాటికి శాశ్వత పద్ధతిలో పనులు చేపట్టాలని యు జి డి గోతులు పూడ్చాలని, వీధిలైట్లు సరిగా వెలగడం లేదని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పనులు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. తదుపరి బీసీ రోడ్డు ప్రధాన రహదారి మార్జిన్లోను భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి ఆ ప్రాంతాన్ని కంచి వేయించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, జోనల్ కమీషనర్ సింహాచలం, ఎఎంఒహెచ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్

## నెడ్కెక్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గం కె.కె రాజు

సీతమ్మధార (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవించారు.వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు.మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సురేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో పాలకొండ రోడ్డులో జేజే ఇనోటెల్ హెూటల్ కు ఎదురుగా నూతనంగా సురేష్ మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ బుధవారం ప్రారంభించనున్నట్లు ఎండీ డక్టర్ వై.సురేష్ కుమార్ వెల్లడించారు. ఉదయం 10 గంటలకు ఈకార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు న్యాయవాది వై.రాజగోలరావు తో పాటు పలువురు వైద్యులు ముఖ్య అతిధిగా ఈప్రారంభోత్సవానికి వస్తున్నట్లు తెలిపారు. పేదలకు కార్పోరేట్ వైద్య సేవలు అందించేందుకు ఈ ఆస్పత్రిని ఇక్కడ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com